నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 16 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 18

వివిధ దేశాల సుందరీమణులు పాల్గొనే కార్యక్రమానికి


## అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

8 లో



ఉపశీర్షిక లేదు



# భూభారతి కి శ్రీకారం

- భూమి హక్కు రికార్డుగా భూ భారతి
- భూ సమస్యలు ఇక చకచకా పరిష్కారం
- మళ్లీ తహశీల్దార్, ఆర్డీఓ లకు అధికారాలు
- తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం పై హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు
- జిల్లాలోని మండలాన్ని ఒక పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక
- ఈ నెల 17 నుండి 30 వ తేది వరకు అవగాహన సదస్సులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 15 , మేజర్ న్యూస్ భూమి పై హక్కుల విషయంలో రైతులకు ఎదురయ్యే సమస్యలు ఇక క్షేత్ర స్థాయిలో పరిష్కారం కానున్నాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ స్థానంలో భూ భారతిని తీసుకొచ్చింది. ఈనెల 17 నుండి ఈనెల 30 వ తేది వరకు ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి అధికారులు సిద్ధం అయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భూ భారతి చట్టాన్ని జిల్లాలోని మండలాన్ని ఒక పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రణాళికలను సిద్ధం చేయాలని సంబందిత తహశీల్దార్లకు కలెక్టర్లు ఆదేశించారు. అంతేకాకుండా ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు మిగతా 2లో..

### పుష్కరాలకు వచ్చే భక్తులకు
# సకల సౌకర్యాలు కల్పించాలి

- రూ. 35 కోట్లతో కాళేశ్వరంలో అభివృద్ధి పనులు
- పురోగతిలో ఉన్న పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయాలి
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- కాళేశ్వరం సరస్వతి పుష్కరాల యాప్, వెబ్ పోర్టల్ ప్రారంభించిన మంత్రులు
- కార్యక్రమంలో పాల్గొన్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 15 మేజర్ న్యూస్: పుష్కరాలకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని రూ. 35 కోట్లతో కాళేశ్వరం లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని పురోగతిలో ఉన్న పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు లు అన్నారు. 2025 మే 15 నుండి 26 వరకు తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరగనున్న 'సరస్వతీ పుష్కరాల' కోసం, అందుకు సంబంధించిన ఏర్పాట్లు వివరాలు భక్తులకి సమగ్రంగా తెలిపేందుకు వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, ప్రరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం హైదరాబాదులోని డా బిఆర్ అంబేద్కర్ మిగతా 2లో..

### మిస్ వరల్డ్ టీం పర్యటనను సమన్వయంతో
# విజయవంతం చేయాలి



4 లో

- మే 14న మిస్ వరల్డ్ టీం రామప్ప రాక
- పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికార యంత్రం
- రామప్పలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశం
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

## టిప్పర్ ఢీకొట్టడంతో బాలుడు మృతి



2 లో

## హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బదిలీ

డాక్టర్ కె పట్టాభి రామారావు రాక 2లో..

# పుష్కరాలకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి

మొదటి పేజీ తరువాయి..

సెక్రటేరియట్ లో ఘనంగా ప్రారంభించారు. పుష్కరాలకి వచ్చే భక్తులు, యాత్రికులకు సౌకర్యాలు వివరాలు తెలిపేందుకు వీటిని ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక పరిషత్ అడ్వైజర్ గోవింద హరి, ఆలయ ఈవో మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ సరస్వతీ పుష్కరాల పండుగకు 35 కోట్ల వ్యయంతో స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టినట్టు తెలిపారు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సరస్వతి పుష్కరాలు నిర్వహించామని, ఇప్పుడు కూడా ఆ



అవకాశం మాకు రావడం ఆ భగవంతుడి ఆశీస్సులున్నాయని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం దేవాల యాల విషయంలో చాలా క్రీయాశీలకంగా పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వం దేవాదాయ శాఖ సంబంధిత వ్యవహారాలను పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు. ప్రతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్టు తెలిపారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కళ్యాణం, భద్రాచలం కళ్యాణం తదితర అన్నీ.కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసినట్టు వివరించారు. యాదగిరి టెంపుల్ కు పాలక మండలికి చట్ట సవరణ చేపట్టినట్టు




చెప్పారు. ఈ సరస్వతీ పుష్కరాలకు రోజుకు 50 వేల నుండి లక్ష వరకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్టు వివరించారు.17 అడుగుల రాతి సరస్వతి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చలువ పందిళ్ళ, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వెబ్ సైట్, యాప్ ద్వారా భక్తులకు అన్ని సౌకర్యాలు వివరాలు ఉంటాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిన తదుపరి మహిళలకు ఉచిత బస్ పథకం ద్వారా మహిళలు దేవాదాయాలు దర్శించుకుంటున్నారని తద్వారా ఈ శాఖకు ఆదాయం సమకూరుతున్నట్లు తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున దేవాలయాలకు వస్తున్నారని అన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.



# భూభారతి కి శ్రీకారం

మొదటి పేజీ తరువాయి..

చేసి చట్టంపై ప్రజలకు సలహాలు,సూచనలు అందచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మండలస్థాయిలో రెవెన్యూ సమస్య లపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ లు అధికారులకు స్పష్టం చేశారు. ఈ పోర్టల్ ను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.

**భూ సమస్యలు ఇక పరిష్కారం**

రెవెన్యూ రికార్డులో గతంలో పట్టాదారు కాలమ్ తో పాటు కబ్జాదారు కాలమ్ కూడా ఉండేది. అయితే ధరణి తీసుకు వచ్చినప్పుడు కబ్జా కాలమ్ ను తొలగించి పట్టాదారు కాలమ్ ను మాత్రమే రికార్డులో ఉంచింది. దీంతో గతంలో భూములు కొని పట్టాలు చేసుకొని వారు, సాదా బైదామాల ద్వారా కొనుగోలు చేసిన వారు కబ్జాలో ఉన్నప్పటికి వారికి ఆ భూమి పై హక్కులు లేకుండా పోయాయి. గతంలో అమ్ముకున్న వారికే ధరణిలో కొత్తగా పట్టాదారు ఫాస్ పుస్తకాలు వచ్చాయి. ఇలా ఉమ్మడి జిల్లా లో ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. అదేవిధంగా ధరణి అమలులో భాగంగా రెవెన్యూ రికార్డులో ఉన్న భూములన్నింటిని ఆన్లైన్ చేసే సందర్భంలో ఒకరి పేరు మీద ఉన్న భూమి మరొకరి పేరుతో పట్టాలు ఎక్కడం, కొందరికి భూమి ఉన్నంత గా కాకుండా తక్కువగా , ఎక్కువగా పాస్ బుక్కుల్లో ఎక్కడం, మరి కొందరు తమ భూములను అమ్ముకున్నప్పటికి వారే దొడ్డిదారున ఆ భూమిని పాస్ బుకుల్లో తమ పేరు ఎక్కించుకోవడం , మరికొందరు కుటుంబ సభ్యులు ముగ్గురు నలుగురు ఉన్నా ఒక్కరే పట్టా చేయించుకున్న సంఘటనలు ఉన్నాయి. ఇలాంటివి ధరణిలో సమస్యలు పరిష్కారం కాలేదు. దీంతో కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. భూ భారతి ద్వారా ఇలాంటి సమస్యలకు కోర్టుకు వెళ్లాల్సిన పని లేకుండానే క్షేత్ర స్థాయిలో పరిష్కరించుకోవచ్చుననే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం రూరల్ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన వడ్లకొండ సాత్విక, శ్రీకాంత్ దంపతుల కుమార్తె అనన్య జన్మదిన సందర్భంగా మంగళవారం దాన బస్తాలను అందజేశారు. అనన్య పేరున వారి తాతయ్య దూలం కుమారస్వామి గౌడ్ సాత్విక, శ్రీకాంత్ దంపతుల పేరున ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన సాత్విక శ్రీకాంత్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## టిప్పర్ ఢీకొట్టడంతో బాలుడు మృతి



చెన్నారావుపేట ఏప్రిల్ 15,మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పుల్లయ్య బోడు ఎక్స్ రోడ్డు వద్ద మంగళవారం టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే బాలుడు మృతి చెందాడు. గూడూరు నుండి గుండేంగ వైపుగా అతివేగంగా వెళుతున్న టిప్పర్ బాలుడు కిరాణం షాపు వద్దకు వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది గ్రామానికి చెందిన భూక్యా వెంకన్న పద్మ దంపతుల



కుమారుడు భూక్యా అనిల్ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అల్లుకున్నాయి గ్రామంలో లారీ ఆక్సిడెంట్ లో 9 సంవత్సరాల బాలుడు మృతి చెందడంతో బంధువులు ఆవేశంతో డ్రైవర్ ను చితకొట్టారు. చెన్నారావుపేట ఎస్సై రాకేష్ రెడ్డి సంకటన స్థలానికి చేరుకుని వారిని సముదాయించారు. రోడ్డు బాగా లేనందున అంబులెన్స్ రావడం ఆలస్యం అవుతుండడంతో ఎస్సై తన వాహనంలో అంబులెన్స్ వరకు తరలించారు .అది చూసిన ప్రజలు ఎస్సై రాకేష్ రెడ్డిని కొనియాడారు.

## హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బదిలీ డాక్టర్ కె పట్టాభి రామారావు రాక

వరంగల్ లీగల్ :ఏప్రిల్ 15 :మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ప్రస్తుతం సేవలందిస్తున్న సిహెచ్ రమేష్ బాబు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా రంగారెడ్డి జిల్లా నుండి బదిలీపై డాక్టర్ కె పట్టాభి రామారావు వస్తున్నారు. అలాగే ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న పి నారాయణ బాబు వరంగల్ కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్గా బదిలీపై వస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు మంగళవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎంబీబీఎస్ విద్యార్థికి అండగా నిలిచిన బాలకిషోర్ రెడ్డి

## రూ.50వేలు ఆర్థిక సహాయం అందచేత



గీసుగొండ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మండలములోని మచ్చాపూర్ గ్రామానికీ చెందిన నిరుపేద విద్యార్థిని నమిండ్ల సుష్మా స్వరాజ్ నీట్ పరీక్షలో స్టేట్ ర్యాంక్ 7067 సాధించి నారాయణ పేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం జాయిన్ అయింది.కాగ తండ్రి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.పెదరికంలో ఉన్న సుష్మా స్వరాజ్ కుటుంబ పరిస్థితిని స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త,జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాల కిశోర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని పంపగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్,అల్లం మర్రెడ్డిలు విద్యార్థినికి అందచేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సుష్మా స్వరాజ్ చదివే 4 సంవత్సరాల తో పాటు ట్రైనింగ్ కాలం లో పూర్తి ఖర్చులకు డబ్బులు అందిస్తామని కిశోర్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ లు డోలీ చిన్ని,గోనె మల్లారెడ్డి,దౌడు బాబు మంద రమేష్, మర్రి రాజలింగం,బత్తిని భాస్కర్, బోడకుంట్ల మహేందర్, కునూరు వీరభద్రం,బిల్ల అనిల్,నమిండ్ల రవి,గతికే బాస్వరాజ్యం, దూలం శ్రీకాంత్, బిల్లా యుగౌదర్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.2

# నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని సన్మానించిన కామిడి లక్ష్మీ,శ్రీనివాస్ రెడ్డి



మహాదేవపూర్ ఏప్రిల్ 15 ( మేజర్ న్యూస్ సూర్య: మంథని నియోజకవర్గంలోనీ మహాదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన నగేష్ యాదవు ను సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి లక్ష్మీ,శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా కప్పి సన్మానించడం జరిగింది.నాయకులు మాట్లాడుతూ పార్టీ లో యూత్ అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి తోడ్పాటు చేయాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడాల శ్రీనివాస్ కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రెవెల్లి మమత నాగరాజ్, మహాదేవపూర్ నాయకులు రవిచంద్ర పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత



కాటారం, ఏప్రిల్ 15, మేజర్ సూర్య న్యూస్:నూతన సాంకేతిక పరిజ్ఞానంతో (సి ఈ ఐ ఆర్) తో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో కాటారం పోలీస్ లు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మండలంలోని కే నారాయణ, ఏ వెంకటస్వామి, ధూమ్ సింగ్, శర్మ, గణేష్, మహేష్ లు ఇటీవల వేరు వేరు చోట్ల తమ ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి ఎవరికి వారు తమ ఫోన్లు పోయాయని ఫిర్యాదు చేశారు. వేరువేరుగా కేసు నమోదు చేసిన పోలీసులు సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ఉపయోగించి పోయిన 6 సెల్ ఫోన్లను వెతికి పట్టుకున్నారు. ఈ క్రమంలో ఎస్ఐ అభినవ్ బాధితులకు మంగళవారం పోలీస్ స్టేషన్ పిలిపించి ఫోన్లను స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై 2 ఆకుల శ్రీనివాస్, కానిస్టేబుల్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కాటారం, ఏప్రిల్ 15, మేజర్ సూర్య న్యూస్: బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జక్కు రాకేష్ నివాసంలో మంగళవారం ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన హన్మకొండ జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రజతోత్సవ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 27 తేదీన మంథని నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండాలను ఆవిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాలలో విప్లమవుతుందని, హామీల అమలు దగ్గర నుంచి, పాలనపరమైన నిర్ణయాల వరకు అబాసపాలు అవుతుందని విమర్శించారు. బి ఆర్ ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురించి చేస్తే సహించేది లేదని తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సభకు మాజీ సీఎం కేసీఆర్ హాజరై దిశ నిర్దేశం చేస్తారన్నారు. సభా కార్యకర్తలు



ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

రాయపర్తి, ఏప్రిల్ 15(మేజర్ న్యూస్ సూర్య):రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని ఊకల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిపిసిఎస్ ఛైర్మెన్ కుందూరు రామచంద్ర రెడ్డి, ఎర్ర కుంట తండా లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశం తో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రైతులు కష్టపడి పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆరబోసిన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర తో పాటు 500 రూపాయల బోనస్ ను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం



కిరణ్ కుమార్, పిఎసిఎస్ సీఈఓ సోమి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణమాచార్యులు, మార్కెట్ డైరెక్టర్ ఎండి కాజా మీయ గుగులోత్ శ్రీనివాస్, జినుగు రత్నాకర్ రెడ్డి,సూధుల నిఖిల్ రావు,రాంబాబు, హరినాథ్,యాదగిరి రెడ్డి,సదా శ్రీను,రవి, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

## 100 లీటర్ల బెల్లం పానకంధ్వంసం

## ఎస్ఐ జక్కుల సతీష్

వెంకటాపూర్ (రామప్ప) ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నల్లగుంట గ్రామం లో గుడుంబా తయారు చేస్తుండటం తో పాటు విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం మేరకు ములుగు ఎస్పీ శబరిష్ ఆదేశాల అనుసరం మంగళవారం సాయంత్రం వెంకటాపూర్ ఎస్ ఐ జక్కుల సతీష్ తమ సిబ్బంది తో వెళ్లి నల్లగుంట గ్రామం లోని గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో నల్లగుంట గ్రామానికి చెందిన





పోరిక బుజ్జి ఇంట్లో 100 లీటర్ల బెల్లం పానకం, 6 లీటర్ల గుడుంబా లభ్యం అయ్యింది. దీంతో బెల్లం పానకాన్ని పోలీసులు అక్కడే ధ్వంసం చేసి గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తూ అమ్మకాలు జరుపుతున్న పోరిక బుజ్జిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ. గ్రామాల్లో గుడుంబా అమ్మకాలు జరపడంతో పాటు గుడుంబా తయారు చేయడం వంటి కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. వెంకటాపూర్ మండలాన్ని గుడుంబా రహిత మండలం గా తీర్చిదిద్దాలని అందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారు చేయడం అమ్మకాలు జరపడం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.





# మిస్ వరల్డ్ టీం పర్యటనను సమన్వయంతో విజయవంతం చేయాలి

**మే 14న మిస్ వరల్డ్ టీం రామప్ప రాక**

**పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికార యంత్రం**

**రామప్పలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్): ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్ టీం మే 14న రాబోతున్నదని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 14వ తేదీన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవే లోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుండి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుండి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుండి హరిత హోటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పాలంపేటలోని రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ చేసి సుందరికరించాలని జిల్లా



పంచాయతీ అధికారిని ఆదేశించారు. హరిత కాటేజ్ లను పెయింటింగ్ తో సుందరికరించాలని, ఈ పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలు వాట్స్ అప్ గ్రూప్లో పోస్ట్ చేయాలని త్వరలో ఫీల్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరులోగా అధికారులు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ కార్యాలయం నుండి ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మొదటి దశలో సొంత స్థలం ఉన్న అత్యంత నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మొదలైందని మిగిలిన గ్రామాలలో గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపికను అధికారులు పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరీ కోసం నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా వచ్చిన లబ్ధిదారుల ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి మంజూరుకు ప్రతిపాదిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, పరకాల ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అధికారులు సమన్వయంతో అరికట్టాలి

**నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు నిషేధిత పురుగుల మందులు అమ్మితే సహించేది లేదు**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ,ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ సూర్య: నకిలీ విత్తనాలను అధికారుల సమన్వయంతో అరికడుతామని, రైతులు నష్టపోకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వరంగల్ శివనగర్ లోని శ్రీ సాయి కన్వెన్షన్ హల్ లో విత్తనాలు, ఎరువుల, క్రిమిసంహారక మందుల కంపెనీ ప్రతినిధులు, డీలర్లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, జిల్లా వ్యవసాయాదికారి అనురాధ లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుల మందు అమ్మితే సహించేది లేదన్నారు. పీడీయాక్టు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందు అమ్మకుండా వ్యవసాయాధికారులు నిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని చెప్పారు. ప్రతి షాపు ముందు ఎరువులు, విత్తనాల ధరల పట్టిక వివరాలను ఉంచాలన్నారు. డీలర్ షాపు లైసెన్సు వివరాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు, ఎరువులను విక్రయించా లన్నారు. నకిలీ విత్తనాలు రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ విత్తన కార్పొరేషన్ చర్యలు చేపడుతామని, విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబందించిన రశీదును తీసుకోవాల న్నారు. నకిలీ విత్తనాలు విక్రయాల వల్ల రైతులు నష్ట పోయినట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువుల నిలువల వివరాలను రోజు వారిగా రిజిస్టర్లో పొందు పర్చాలన్నారు. రైతులు విత్తనాలు ఖాళీ సంచులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్ర పర్చుకోవాలని, ఒక వేళ రైతు నష్ట పోయినట్లయితే ఆయా కంపెనీ నుంచి నష్ట పరిహారం పొందేందకు అవకాశం ఉంటుందని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖలు, పోలీసు, టాస్కోఫ్ర్స్ అధికారులు సమన్వయంతో జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టాలని తెలిపారు. డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుల మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్లతో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని సూచించారు. కొంత మంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారి సమాచారం తమకు అందించాలన్నారు. సమావేశంలో జిల్లా ఎరువుల, విత్తనాల డీలర్ల అధ్యక్షులు నాగుర్ల వెంకన్న, ఏసీపీ కిరణ్ కుమార్, తిరుపతి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు, వ్యవసాయా ఆధికారులు, ఏఈవోలు, డీలర్లు, ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన

# లబ్ధిదారులకు వేగంగా సేవలందించాలి

### ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అని నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ తదితర యువకులకు ఉపాధి కల్పన నిమిత్తం ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, ప్రభుత్వ సూచించిన లక్ష్యాల ప్రకారం లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం ఇబ్బందులు లేకుండా రుణ సదుపాయం కల్పించాలని కలెక్టర్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోనీ బ్యాంకర్స్ , సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు లక్ష్యాల ప్రకారం రుణాలు అందించాలని సూచించారు. దివ్యాంగులకు ఐదు శాతం అవకాశం కల్పించాలని, ప్రభుత్వం ఒక మంచి సదుద్దేశంతో యువత స్వయం ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం ఈ పథకం ప్రవేశపెట్టిందని వారికి కావలసిన సౌకర్యాలను అందించాలని తెలిపారు. రుణాలు అందించడంలో బ్యాంకర్లు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. వేసవి నేపథ్యంలో జిల్లాలోని (1320), హ్యాబిటేషన్స్, మున్సిపల్ పరిధిలలో ప్రజలకు త్రాగునీరు అందించుటలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ తదితర శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు.ఇప్పటికే సూచించిన యాక్షన్ ప్లాన్ ప్రకారం త్రాగునీరు ఇబ్బందులు ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్థానిక సోర్సులను సమకూర్చుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు,మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ప్రతినిత్యం మండలంలోని గ్రామాల స్థితిగతులు, త్రాగునీరు సరఫరా, సానిటేషన్, తనిఖీ చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ తదితర మందులను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖ అధికారులు, డిఈ లు, ఏఈలు, పంచాయతీ కార్యదర్శి లతో ప్రజలకు త్రాగునీరు సరఫరాపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, డిపిఓ హరిప్రసాద్, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డివిహెచ్ఓ కిరణ్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిడి సురేష్ గ్రౌండ్ వాటర్, మిషన్ భగీరథ ఈఈ కృష్ణారెడ్డి, డిఏఓ విజయనిర్మల, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ విస్తరణ అధికారులు, ఏపిఏంలు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







### భూభారతి చట్టంపై అవగాహనకు

## రెవెన్యూ టీంల సందర్శన

### జిల్లాలో వెంకటాపూర్ మండలం ఎంపిక

### జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్): భూ భారతి నూతన రెవె న్యూ చట్టంపై ప్రజలకు అవ గాహన కల్పనకు, రెవిన్యూ గ్రామాల్లో 17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు సందర్శించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎ స్. మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. భూ భార తి చట్టాన్ని అమలు తీసుకొ చ్చిన అనంతరం పైలెట్ ప్రాజెక్టుగా మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసిందని అన్నారు. ఈ మండలంలో భూనిర్వాసితులు వారి సమస్యలను తీర్చుటకు రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు భూములకు సంబంధించిన దస్తావేజులు అన్ని డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు. 17వ నుంచి రెవిన్యూ టీం లు ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులపై రెవిన్యూ సదస్సులను నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### డ్రంకన్ డ్రైవ్ కేసులో

### 18 మందికి జరిమాన

గీసుగొండ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య)గీసుగొండ పోలీస్స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా 18 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి,వరంగల్ రెండవ తరగతి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా ఒక్కొకరికి రూ.వెయ్యి చొప్పున 18 మందికి రూ.18 వేలు జరిమానా విధించినట్లు సీఐ ఏ.మహేందర్ తెలిపారు.వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు.

# జిల్లాలో అమల్లోకి నూతన భూభారతి చట్టం

### నూతన చట్టంపై ప్రతి మండలంలో

### అవగాహన సదస్సులు నిర్వహించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ సూర్య: ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం జిల్లాలో అమల్లోకి వచ్చిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాల పై జిల్లాలోని తహషీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన చట్టం లో కల్పించిన హక్కులు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డులు, తదితరాంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ నారాయణ,రాథోడ్ రమేష్ లకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూభారతి చట్టం గెజిటె ప్రతులు, జీవో నెంబర్ పత్రాలు ప్రతి తహసిల్దార్, డిప్యూటీ తహషీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వద్ద తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈనెల 17వ తేదీ నుండి ప్రతి మండలంలో అమలులోకి వచ్చిన భూభారతి చట్టానికి సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో ఒకే రోజు రెండు మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో నిర్వహించే సదస్సులకు స్థానిక ఎమ్మెల్యే తో పాటు భూమి హక్కులకు సంబంధించి అవగాహన ఉన్న వ్యక్తులను, మీసేవ కేంద్రాల ఆపరేటర్లను సదస్సులకు ఆహ్వానించాలన్నారు. ప్రజలు 8:22 క్ష 4/15/2025 గ్చుట్చుఃజ్చుజూ కఊటఙ్టొజ్చురుఘ ఖిఊద్చు: రైతులకు అనువైన



ప్రదేశంలో సదస్సును నిర్వహించాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. చట్టంలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా సదస్సు నిర్వహించాలన్నారు. ప్రజలు భూ సమస్యలపై వెల్లడించిన అభిప్రాయాలను నమోదు చేయాలన్నారు. ధరణి స్థానంలో వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలు తహసిల్దార్ల లాగిన్లకు వచ్చాయని తెలిపారు. నూతన చట్టం మార్గదర్శకాల ప్రకారం చేయాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు. ప్రజలు దరఖాస్తులు అందించినట్లయితే వాటిని స్వీకరించాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తహశీల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

గీసుగొండ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మచ్చాపూర్ గ్రామములో బొడ్రాయి (గ్రామ దేవత) ప్రతిష్ఠాపన చేసి మూడు సౌవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీదేవి,భూదేవి సమేత నాభి శిలా విగ్రహలకు నూతన వస్త్రాలు తొడిగి గ్రామ పురోహితులు ధూపం మఠం రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్థులు గ్రామ దేవతలకి నీళ్ళు పోసి, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేల్పుల సురేష్ అన్న ప్రసాద వితరణ (ప్రసాద పంపిణీ) చేశారు.దేవత మూర్తులకు పట్టు వస్త్రాలు బోడకుంట్ల ప్రకాష్ అందించారు.లక్కర్స్ రవికు మార్ పూల మాలలు అందజేశారు.హనుమాన్ మల ధరించిన భక్తులు హనుమాన్ దేవాలయం నుండి బిందెలతో నీళ్ళు తీసుకువచ్చి గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమములో నరిశెట్టి నరేం దర్, బోడకుంట్ల ప్రకాశ్, దూపటి యుగంధర్,వల్గుల సారంగపాణి,మర్రి ప్రభాకర్,మర్రి రాజలింగం, లక్కర్స్ రవి కుమార్,గటికే నాగరాజు, అరసం యాకయ్య, దూలం శ్రీకాంత్, మంద రమేష్, పేరుమాౡ్ల ప్రవీణ్, సునీల్, సుమన్,ప్రదీప్,జనార్ధన్,స్వామి,మహేందర్, భాస్కర్ ,రవి, రామన్న అశోక్, రమేష్,ముత్తయ్య, రఫీ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రాయపర్తి ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన పిట్టల మధు తండ్రి పిట్టల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మధు స్నేహితులు మంగళవారం మధు ఇంటికి వెళ్లి వెంకటయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వెంకటయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు అనంతరం మధు కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు మధు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య గిరుక సురేష్ రాంపల్లి రాజయ్య కత్తి యాకయ్య పెంతల రాజు గుమ్మడి రాజు శ్రీను కత్తి సోమన్న మండల శ్రీధర్ చెనబోయిన యాకయ్య బోనగిరి సమ్మయ్య మొర్రి రాజేందర్ మోతే నాగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతూండ్ల లో వరి పంట పై అవగాహన



మల్హర్, ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో పాన్ సీడ్స్ యాజమాన్యం ఆద్వర్యంలో రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొని క్షేత్రస్థాయిలో వరి పంట ఫీల్ ను చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య పాల్గొని అదిక దిగుబడి సాధించిన రైతులను, నాణ్యమైన విత్తనాలను అందించి అధిక దిగుబడులు సాధించేలా కృషి చేసిన కంపెనీ ప్రతినిధులను ఆయన అభినందించారు. అనంతరం రైతులందరికీ కంపెనీ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఆర్ఎం తరుణ్ రెడ్డి, ఆర్గనైజర్ కుమారస్వామి, కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్, కోటేష్, రైతులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిగ్నేచర్ డే

ఏటూరునాగారం ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం యందుమంగళవారం రోజున తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సిగ్నేచర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించు కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా,బి. రేణుక గారిని మరియు అధ్యాపక బృందాన్ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతు కళాశాల స్థాయిలో విద్యార్థులు నిర్వహించుకునే ఒక చక్కని వేడుకని విద్యార్థులు కాలేజీ వదిలి వెళ్ళిన తర్వాత మంచి స్థాయిలో స్థిరపడిన తర్వాత గుర్తుకు వచ్చే మధుర జ్ఞాపకం అని 'భవిష్యత్తులో మీ





సిగ్నేచర్ ఒక ఆటోగ్రాఫ్' గా మారాలని అన్నారు. అనంతరం తృతీయ సంవత్సరం విద్యార్థులు టీషర్ట్ లు ధరించి అధ్యాపకుల సంతకం తీసుకున్నారు. విద్యార్థులు ఒకరి టీ షర్టుపై ఒకరు సంతకం చేసుకుని అధ్యాపకుల చేత దీవెనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య,జ్యోతి,కనీస్ ఫాతిమా, సంపత్, మున్ని, జీవవేణి, రాజశేఖర్, సుమలత, భావన, అభిలాష్, భాస్కర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నీల నర్సింహులుకు సన్మానం

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్15,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి పర్పస్ సహకార సంఘం తరుపున డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమల నాథ దేవస్థాన ఛైర్మెన్ గా ఎన్నికైన నీల నర్సింహులును మంగళవారం శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కలకోల యాదగిరి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పెసర సారయ్య, కోశాధికారి చింత దేవదాస్, కార్యదర్శులు పొదల రవి, నీల నరసింహులు, తాటికొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

### బీజేపీ 15వ డివిజన్ అధ్యక్షులు - ల్యాదల్ల ప్రభాకర్



గీసుగొండ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని 15వ డివిజన్ అధ్యక్షుడు ల్యాదల్ల ప్రభాకర్ అన్నారు.మంగళవారం గావ్ ఛలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ 15 డివిజన్ గొర్రెకుంట గ్రామంలో రేషన్ డీలర్ షాపులను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు.ప్రతి రేషన్ షాప్ లో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలని రేషన్ డీలర్స్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బిళ్ళ రమేష్,ఓబీసీ మోర్చ జిల్లా నాయకుడు ఆడేపు రమేష్,బీజేపీ సీనియర్ నాయకులు లెంకలపెల్లి స్వామి, రాధరపు మల్లికార్జున్,గుండె బోయిన రంజిత్,నరెడ్ల రాములు,పిల్లల రవీందర్ గౌడ్,కందుల రవి వర్మ,జెల్ల నాగరాజ్, గుండెబోయినా శివ,బందెల రేణుక, ల్యాదేళ్ల సంధ్య,బందెల లలిత, తదితరులు పాల్గొన్నారు.

# రజితోత్సవ మహాసభను విజయవంతం చేయండి

### మండల ఇంచార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి

### రజితోత్సవ మహాసభ గోడ పత్రిక ఆవిష్కరణ

జఫర్ గడ్, ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభను అన్ని గ్రామాల గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల ఇన్చార్జి పసునూరి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డా. తాటికొండ రాజయ్య ఆదేశాను సారం మండల ఇంచార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి ఆధ్వర్యములో





మండలములోని తిమ్మాపూర్, సూరారం, తీగరం , హిమ్మతి నగర్, షాపల్లి, తమ్మడపల్లి(జి), ఓబులాపూర్ గ్రామాలలో గ్రామ సమన్వయకమిటి సమావేశాలు సమావేశాలను మండల అబ్సర్వర్ గా స్టేషన్ ఘన్ పూర్ మండల మాజీ జెడ్పిటీసీ మారపక రవి కలసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల నాయకులు సమన్వయంతో పనిచేసి రజితోత్సవ మహాసభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు గబ్బేట బుచ్చయ్య, యార సోమి రెడ్డి ,కడారి శంకర్ , పెంతల రాజకుమార్ , ఎండి. నజీర్,మారేపల్లి కర్ణాకర్ సమన్వయ కమీటి సభ్యులు, వివిధ గ్రామాల బి.ఆర్.ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

### నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి సమస్య పునరావృతం కాకుండా చూడాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ సూర్య: పెరుగుతున్న ఎండ తీవ్రతకు గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఎంపీడీవోల తో నిర్వహించిన వేసవి నీటి ఎద్దడి నివారణ, ఇందిరమ్మ ఇండ్ల పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు పాల్గొని సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెరుగుతున్న ఎండ తీవ్రతకు గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఏర్పాటు



చేసిన చలివేంద్రాలలో శుభ్రత పాటించాలని సూచించారు. రానున్న రోజుల్లోఏప్రిల్ 30 నుంచి మే 31 వరకు వాతావరణ పరిస్థితుల లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున భూగర్భ జలాలు ఇంకిపోయే ప్రమాదం ఉంద ని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల ని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గతంలో నీటి ఎద్దడి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి సమస్య పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎంపీడీవోలు స్వయంగా గ్రామాలను సందర్శించి ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రభుత్వ నిబంధనల మేరకు నియోజక వర్గాల వారిగా ఇందిరమ్మ కమిటీ లు ఎంపిక చేసిన లబ్ధిదార్ల జాబితాను మండల స్థాయి అధికారులు మరొక్కసారి స్క్రూటీని చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, రాంరెడ్డి, కరుణాకర్ సంబంధిత ఎంపిడివోలు సంబంధిత ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# జార్జి రెడ్డి త్యాగం చిరస్మరణీయం




### ప్రగతిశీల ఉద్యమాలతోనే మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకోగలం

### కామ్రేడ్ జార్జి రెడ్డి సంస్మరణ కొవ్వత్తుల ర్యాలీ లో వక్తల పిలుపు

తొర్రూర్ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : దేశంలో బిజెపి -ఆర్.ఎస్.ఎస్, సంఘ్ పరివార్ శక్తులు అనుసరిస్తున్న మత రాజకీయాలను, మోడీ ప్రభుత్వం పెంచిపోషిస్తున్న మతోన్మాద ఫాసిజాన్ని ప్రగతిశీల ఉద్యమాలతో నే అడ్డుకోగలమని జార్జి అభిమానులు, వామపక్ష ప్రజాసంఘాల నాయకులు.. అన్నారు. మంగళవారం తొర్రూర్ లో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత,పి.డి. ఎస్.యు. వ్యవస్థాపకులు, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి స్మారక వారోత్సవాల్లో భాగంగా తొర్రూర్ పూలే విగ్రహం వద్ద సంస్మరణ సభ' జరగగా జార్జి రెడ్డి అభిమానులు వామపక్ష, కార్యకర్తలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి గాంధీ విగ్రహం మీదుగా బస్టాండ్ వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. జార్జిరెడ్డి అమరహే అంటూ నిలదీస్తూ మతోన్మాద దాడులను అడ్డుకుందా మంటూ భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని కాపాడుకుందాం అని నిలదించారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు కొత్తపల్లి రవి బొల్లం అశోక్ ముందంపల్లి వీరన్న ఎండి యాకూబ్, డుగుల లింగయ్య బంధు నారాయణ టీపిటిఎఫ్ నాయకులు కొండం జనార్ధన్ సోమవారం ఐలయ్య కొలుపుల శ్రీను మురళీకృష్ణ కొండ నాగ మల్లయ్య, యుగంధర్ సబియా భాను లు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజ స్థాపనకు జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ఆర్.ఎస్.ఎస్, సంఘ్ పరివార్, వి.హెచ్.పి, భజరంగ్ ధళ్ ల మతోన్మాద ఫాసిస్టు చర్యలు పేట్రేగిపోతున్నాయని, ఫలితంగా దేశ లౌకిక వ్యవస్థ, భిన్నత్వంలో ఏకత్వా స్ఫూర్తి, పౌరుల ప్రజాస్వామిక హక్కు లు పూర్తిగా ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం మనవాద రాజ్య స్థాపనే ధ్యేయంగా, విద్యా కాషాయీకరనే లక్ష్యంగా, విద్యారంగంలో విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకువస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భావి భారత పౌరుల మెదళ్లలో కుల, మత, అంధత్వంతో కూడిన మూఢత్వా భావాలను నింపుతూ వారిని కుల,మత ఉన్మాదులుగా మార్చే కుట్రలకు పాల్పడుతున్నదన్నారు.తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్.సి.యు. భూముల వేలాన్ని విరమించుకొని, 2324 ఎకరాల భూములను యూనివర్సిటీ పేరున రిజిస్ట్రేషన్ చేయించాలని, ఉస్మానియా యూనివర్సిటీ విడుదల చేసిన అప్రజాస్వామిక సర్క్యులర్ ను ఉపసంహరించుకొని, యూని వర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు డిగ్రీలు, పీజీలు, పీహెచ్డీలు పూర్తి చేసుకున్న విద్యార్థి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల మేధావులు ప్రజాసంఘాలు పాల్గొన్నారు.



# పట్టణ కేంద్రంలో షీ టీమ్స్ పకడ్బంధిగా ఏర్పాటు చేయాలి

### ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు, జిల్లా నాయకురాలు శ్రీగిరి రేణుక

### ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ సి.ఐ గణేష్ కు వినతిపత్రం అందజేత

తొర్రూర్ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : పట్టణ కేంద్రంలో షీ టీమ్స్ ని పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు, జిల్లా నాయకురాలు శ్రీగిరి రేణుక డిమాండ్ చేశారు ఈ సందర్భంగా తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ సిఐ గణేష్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని రిక్షా కాలనీ వైపు గరల్స్ హాస్టల్స్ పాఠశాలలో ఉండడంవల్ల అబ్బాయిలు నిత్యం అటువైపు తిరుగుతూ విద్యార్థినిలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేశారు.. పట్టణ కేంద్రంలోని బస్టాండ్ లో సాయంత్రం కాగానే బస్టాండ్ కొచ్చే విద్యార్థినిలను ఆకతాయిలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం షీ టీమ్స్ పకడ్బందీగా అమలు చేస్తామని చెబుతున్న పట్టణ కేంద్రంలో సరిగా అమలు కావడం లేదని విమర్శించారు కావున పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే పట్టణ కేంద్రంలో ప్రత్యేక పెట్రోలింగ్ ని నిర్వహించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ తొర్రూరు మండల ఉపాధ్యక్షులు మహేష్ మండల నాయకులు త్రిష సందీప్ రిషి మహేష్ ప్రవీణ్ ప్రమోద్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి

### గుగులోతు బిక్షం



నెల్లికుదురుఏప్రిల్ 15 మేజర్ న్యూస్(సూర్య) గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఫీల్ అసిస్టెంట్ల సంఘం ఐ ఎన్ టి యు సి అనుబంధ సభ్యులు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోనిమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పలు సమస్యల పై ఫీల్ అసిస్టెంట్ ల మండల అధ్యక్షులు గూగులోతు బిక్షంమాట్లాడుతూఉపాధి హామీతో పనిచేస్తున్న మిగతా అన్ని స్థాయి ఉద్యోగులమాదిరిగానేఫీల్ అసిస్టెంట్లకు కూడాఎస్ టి ఈ లు కన్వర్ట్ చేసి,కనీస వేతనం 25000 ఇవ్వాలనిఅన్నారు.ఫీల్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డు ఇచ్చివిధి నిర్వహణలో మరణించినవారి కుటుంబాలకు 10 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలనిఅన్నారు.4779 సర్క్యులర్ను రద్దుచేసిలిస్టు3 కిందతొలగించిన ఫీల్ అసిస్టెంట్లను తిరిగివిధులలోకి తీసుకోవాలని అన్నారు.ఉపాధి హామీ హక్కుదారులైన కూలీలకు రోజు వేతనం 400 చేసి,ఆర్థిక సంవత్సరంలో 150 రోజులపనిదినాలు కల్పించాలని అన్నారు. న్యాయబద్ధమైన సమస్యలను నెరవేర్చకపోతే దశలవారిగాఏప్రిల్ 14వ తేదీ నుండి 24వ తేదీ వరకునిరసనకార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్ అసిస్టెంట్ల ప్రధాన కార్యదర్శి నరేష్,గణపురం వెంకన్న,రవి,నాగమణి, తదితరులు ఉన్నారు.

# భూమి హక్కుల రికార్డుగా భూ భారతి



జనగామ అర్బన్, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ సూర్య: భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్లు, ఎంపీఓలు, ఏఈఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, డీపీఎంలు, ఏపీఎంలతో భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులు, ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియ, ధాన్యం కొనుగోళ్లపై గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి – నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ చట్టం కింద హక్కుల రికార్డ్ ను రూపొందించడం,భూమి పై హక్కులు సంక్రమించినప్పుడు ఆ రికార్డ్ లో మార్పులు చేయడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ చట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆరు రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై



**భూ భారతి చట్టంపై మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి**

**రోజుకు రెండు మండలాల్లో ఈ అవగాహన సదస్సులను చేపట్టాలి**

**ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి**

**ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్–4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 నాడు భూములకు సంబంధించిన పహాణిలను ఆన్లైన్ లోనే కాకుండా హార్డ్ కాపీలను కూడా అత్యంత జాగ్రత్తగా భద్రపర చాలని, అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరస రఫరాల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు.అదే విధంగా ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, కుటుంబం లోని వ్యక్తుల వివరాల నమోదు, తీసివేతలను పకడ్బందీగా చేపట్టాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.గూగుల్ మీట్ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీఆర్డీఏ వసంత, డీఎం సీఎస్ హతీరాం, డీసీఓ రాజేందర్ రెడ్డి, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల, గ్రామీణాభివృద్ధి శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### వివిధ దేశాల సుందరీమణులు పాల్గొనే కార్యక్రమానికి

# అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ సూర్య: వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14వ తేదీన వరంగల్ పర్యటన కు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమం విజయవంతంగా సాగేవిధంగా అధికారులు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రాజధాని హైదరాబాద్ నగరం లో నిర్వహించే ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ దేశాల సుందరీమణులకు కాళోజి కళాక్షేత్రం దగ్గర చేయాల్సిన స్వాగత ఏర్పాట్లు, కార్యక్రమాలు, పాల్గొనే వీఐపీలు, ఎంపిక చేయాల్సిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు, బతుకమ్మ ఆటపాట, పోలీస్ బందోబస్త్, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొననున్న వారిలో 30మంది మే 14న వరంగల్ పర్యటన కు వస్తున్న దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రపంచానికి వరంగల్ చారిత్రక, వారసత్వ విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణతో చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ కు పర్యాటక, వాణిజ్య అభివృద్ధి తోడ్పాటు కు దోహదపడుతుందన్నారు. కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. సమావేశంలో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ శివాజీ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి,కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఈవెంట్ మేనేజ్మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహణ కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ సూర్య: భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై తహసీల్దార్ల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణిలు పాల్గొని భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత తాసిల్దార్లను ఆదేశించారు. ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాద్ శిల్పకళా వేదిక నందు భూభారతి పోర్టల్ నురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో భూభారతి చట్టం అమలు తీరు పై దిశ నిర్దేశాలని అమలుచేసే తీరును జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు వివిధ మండలాల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించి ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ 04029313999 ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ



చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికా రులు సమగ్రమైన అవగా హన కలిగి ఉండాలన్నారు. భూ భారతి చట్టాన్ని జిల్లా లోని మండలాన్ని ఒక పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రణాళిక సిద్దం చే యాలని సంబందిత తహసీల్దార్లను ఆదేశిం చారు. భూ భారతి నూతన



రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు జిల్లాలోని తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులచే విస్తృతంగా ప్రచారం చేయించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి నర్సంపేట ఉమారాణి , సంబంధిత మండలాల తాసిల్దారులు కలెక్టరేట్ సూపర్డెంట్లు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డులు అందుకున్న మండల వాసులు



రాయపర్తి, ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది సామజిక కార్యకర్త ఐత సంపత్, మైలారం గ్రామానికి చెందిన గబ్బేట బాబు, ఊకల్ గ్రామానికి చెందిన పోలెపాక బిక్షపతి లకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలలో భాగంగా గత కొన్ని ఏళ్ళ నుంచి దళిత బడుగు బలహీన వర్గాలకు మానవ దృక్పథంతో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి వారికి దళిత రత్న అవార్డు లను అందిస్తున్నారు అందులో భాగంగా వీరికి అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా వీరికి దళిత రత్న అవార్డులను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ మా సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డులను ప్రధానం చేయడం గర్వకారణంగా ఉందన్నారు ఈ అవార్డు రాకతో ఇంకా రెట్టింపు ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు.

## తాడిచర్ల లో రేషన్ డీలర్ మృతి

మల్హార్, ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీలోని రేషన్ డీలర్ రేపాలా విజయ్ కుమార్ (75) అనారోగ్య కారణాలతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. తాడిచర్ల లో ప్రజలందరి తో ఆప్యాయంగా ఉండే రేషన్ డీలర్ విజయ్ కుమార్ మృతి పట్ల బంధువులు,స్నేహితులు, ప్రజలు వారి పార్ధవా దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## తాగి వాహనం నడిపిన ఏడుగురికి జైలు

వరంగల్ లీగల్: ఏప్రిల్ 11 :మేజర్ న్యూస్ (సూర్య)మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 1) ఆడెపు వెంకటేశ్వర్లు, 2) నల్లబోయిన రాజు,3) పెద్ది మహేష్,4)బుర్ర సురేష్ 5) చిర్రబోయిన రాజేందర్,6)గణిపాక సాగర్ 7)మహమ్మద్ యాకుబ్ పాషా లకు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి ఎస్.ఫాతిమా చిన్నప్ప మంగళవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో ఆది, సోమ వారాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు మంగళవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ పైన పేర్కొన్న వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించగా,కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ ఆ వ్యక్తులను హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు.

## పోచమ్మ గుడిని అభివృద్ధి చేస్తా



రాయపర్తి, ఏప్రిల్ 15(మేజర్ న్యూస్ సూర్య): ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోచమ్మ గుడి ని అభివృద్ధి చేస్తానని ఆ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాగన్నగూడెం గ్రామంలోనీ పోచమ్మ తల్లి గుడి ని సందర్శించి మరమ్మత్తు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, చందు సతీష్,కంది ప్రభాకర్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్15,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని పంచాయతి కార్మిలకుల పెండింగ్ లో ఉన్న 6 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ అదేవిధంగా ఈ నెల 19 తరువాత ఏ రోజు నుండైన తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు వెళ్తున్నామని తెలియజేస్తూ పంచాయతి కార్మికులు స్థానిక ఎంపీడీవో విజయశ్రీకి మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలే చాలి చాలని జీతాలు అందులో 6 నెలల నుంచి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని పేర్కొన్నారు.అలాగే జీవో నెం 51 ను సవరించి మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలని అన్నారు.మొత్తం సిబ్బందిని పర్మినెంట్ చేసి రెండవ పీఆర్సీ వర్తింపజేసీ వేతనాలు18,000 లు పెంచాలని 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్లో పేరు నమోదు కానీ కార్మికుల పేర్లు నమోదు చేయాలని పంచాయతి అవసరాల ప్రతిపాధికన కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. కార్మికులందరికి ఇందిరమ్మ ఇళ్ళతోపాటు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.అనారోగ్య కారణాలతో చనిపోయియిన కార్మికుల స్థానం లో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు.చనిపోయిన కార్మికుని దహన సంస్కారాలకు 10 వేలు కాకుండా 20 వేలు ఇవ్వాలని అలాగే తెలంగాణ రాష్ట్ర గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నర్సింగరావు, మండల కమిటీ అధ్యక్షుడు కె. రాజు,ఉపాధ్యక్షుడు బాల నర్సు,కార్యదర్శి సీహెచ్ నాగరాజు,సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ ,కోశాధికారి ఆర్.జగన్నాధం,ఉప కోషాధికారి సిద్దులు,ప్రచార కార్యదర్శి ఎ. అనిల్,కె. వెంకన్న,రాజశేఖర్, కమిటీ సభ్యులు జి.రామచంద్రు,బి. వెంకటనర్సు, జి.కుమార్,ఎస్. కుమార్,ఎండి .సలీమ్ ,గుండె లక్ష్మి,గోవింద్ లక్ష్మి,గాదె ఎల్లయ్య,ఎం కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభయాత్ర జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్15,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద నుంచి శివాజీ చౌక్ వరకువిశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ స్టేషన్ ఘనపూర్ ప్రఖండ ఆధ్వర్యంలో ఈ నెల 12 న నిర్వహించిన వీరహనుమాన్ శోభ యాత్ర బైక్ ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి విశ్వహింద్ పరిషత్,భజరంగ్ దళ్ భాద్యులు ధన్యవాదాలు తెలిపారు.మంగళవారం నిర్వహించిన సమావేశంలో బజరంగ్ దళ్ జనగామ జిల్లా కన్వీనర్ గోనెల రమేష్ మాట్లాడుతూ గత శనివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిగిన వీర హనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీలో కనీవినీ ఎరుగని రీతిలో వందాలాది హిందువులు కదలివచ్చి శోభాయాత్రను విజయవంతం చేసారని అన్నారు. నగర కూడల్లు అంతా కాషాయమయంగా మారాయని, జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ జయ జయ నినాదాలతో మారుమ్రోగాయని అన్నారు. ఇదే విధమైన ఐఖ్యత, చైతన్యంతో మరెన్నో కార్యక్రమాలు చేపడుతూ హిందువుల ఐక్యత శక్తిని, భక్తిని, యుక్తిని, చైతన్యాన్ని చాటిచెపుతూ , ఆధ్యాత్మిక, ధార్మిక వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.అలాగే మన హైందవ సనాతన ధర్మాన్ని సంస్కృతి ని పరిరక్షణకై ప్రతి హిందువు కంకణ బద్దులై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ శోభాయాత్ర విజయవంతం కావడానికి కృషిచేసిన కార్యకర్తలకు, వివిధ హిందూ సంస్థలకు, యాజమాన్యాలకు, వ్యాపార వేత్తలకు, భజన మండలీలు, దేవాలయాల నిర్వాహకులకు, నాయకులకు, యువకులకు ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి కార్యక్రమంలో ఎటువంటి సమస్యలు ఏర్పడకుండా కార్యక్రమం మొదటి నుండి చివరి వరకు పర్యవేక్షించిన పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా యావత్ స్టేషన్ ఘనపూర్ ప్రఖండలోని ప్రతీ గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ప్రతీ గ్రామంలో హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి జిల్లా ఉపాధ్యక్షుడు అందే వేణు, స్టేషన్ ఘనపూర్ ప్రఖండ అధ్యక్షుడు కూరోజు సదానంద చారి, బజరంగ్ దళ్ జనగామ జిల్లా కో కన్వీనర్ గుర్రపు అరవింద్, జిల్లా సురక్ష ప్రముఖ్ ఇనుగాల గణేష్ రెడ్డి, ప్రఖండ కన్వీనర్ కందుకూరి వేణు, కత్తి శ్రీను, వేముల శ్రీను, రాజేష్ రెడ్డి,పసునూరి సందీప్తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### షిరిడి సాయిబాబా దేవాలయంలో జ్యూట్ బ్యాగుల శిక్షణ శిబిరము సందర్శన ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్

ఏటూరునాగారం. ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో స్టేట్ బ్యాంక్ ఇండియా రూరల్ సెల్ఫ్ ఎంప్లామెంట్ ట్రయినింగ్ ఇనిస్ట్యూట్ సహకారంతో సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం గత కొంతకాలంగా ఎస్బిఐ ఆర్ సే టి వారు వివిధ రంగాలలో మహిళలకు ఉచిత శిక్షణ అందిస్తూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించడం కోసం కృషి చేయడం అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. మహిళలకు జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ అందిస్తుండడంతో మంగళవారం జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ శిబిరమును సందర్శించి మహిళలు శిక్షణ పొందుతున్న తీరును పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు.




ఈ సందర్భంగా సీఐ అనుముల శ్రీనివాస్. ఎస్ఐ తాజుద్దీన్. అటవిశాఖ అరేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ లు. శిక్షణ శిబిరం సందర్శన అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్లాస్టిక్ మహమ్మారిని



నియంత్రించడంలో ప్రకృతి పర్యావరణం ను కాపాడడంలో ప్రతి ఒక్కరు చైతన్యవంతులై గ్రామాలలో ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలు అనర్ధాలను ప్రజలకు తెలియజేసి ప్లాస్టిక్ నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు. నేడు జూట్ బ్యాగుల శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు ఇట్టి శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకొని బ్యాంకు వారి సహాయ సహకారాలు తీసుకొని ముద్ర ఇతర రుణాలు పొంది వ్యాపార అభివృద్ధిలో పోటీపడి మహిళలు రాణించాలన్నారు. జ్యూట్ బ్యాగులు మార్కెట్లో అందుబాటులో ఉండడం చేత ప్రజలు ప్లాస్టిక్ కవర్లు. సంచులు వాడకుండా నియంత్రించవచ్చు అన్నారు. ప్లాస్టిక్ ను నియంత్రించడం ద్వారా పర్యావరణం కాపాడిన వారు అవుతామని తెలిపారు.జ్యూట్ బ్యాగుల శిక్షణ పొందుతున్న మహిళలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని అందుబాటులో ఉన్న వివిధ రంగాలలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా సంతోషంగా జీవనం



సాగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిబాబా దేవాలయం చైర్మన్ పెండాల ప్రభాకర్. దేవాలయ కమిటీ సభ్యులు బచ్చు సతీష్. చిందుకూరి వెంకటరావు ట్రయినర్ తవుడు నాయుడు, పరికి కిషోర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# రోగులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించకూడదు

### డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్నితనిఖీచేసిన డి ఎం హెచ్ ఓ

నెల్లికుదురు ఏప్రిల్ 15 మేజర్ న్యూస్(సూర్య) రోగులకు వైద్యం అందిం చడంలో నిర్లక్ష్యం వహించకూడదని డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మహబూబాబాద్ జిల్లాడి ఎం అండ్ హెచ్ ఓ రవి రాథోడ్ ఆస్పత్రిలోనే రికార్డులను ఫార్మసీలను పర్యవేక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అటెండర్ స్థాయి నుండి డాక్టర్ స్థాయి వరకు వేకెన్సీ ఉన్న వివరాలనుసేకరించి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆస్పత్రిలోనిడిప్యూటేషన్లను రద్దుచేసి





ఎవరి మదర్ ప్లేస్ లకు వాళ్లను పంపడం జరుగుతుందని అన్నారు. ఖాళీల స్థితులను బట్టిఉద్యోగులను సర్దుబాటు చేయడం జరుగుతుందని అన్నారు.వేసవి కాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలనుగ్రామ గ్రామాన అవగాహన క్యాంపులు నిర్వహించి తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఆరోగ్య కేంద్రం వైద్యురాలు రమ్య,సూపర్వైజర్ సాయి సుల్తానా,పి హెచ్ ఎన్ రజిని,సి హెచ్ ఓ శాంతమ్మ,ఫార్మసిస్ట్ సోములు, సబార్డినేట్ సత్యనారాయణ,సిబ్బంది తదితరులు ఉన్నారు.




# లీడ్ ప్రోగ్రాం ద్వారా విద్యా బోధన సులభతరం

### శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి

గణపురం రూరల్ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: లీడ్ ప్రోగ్రాం ద్వారా విద్యా బోధన సులభతరం అవుతుందని అందులో భాగంగానే మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలోలీడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు కాలానికి అనుగుణంగా విద్యను బోధించేందుకు లీడ్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులకు పుస్తకంలోని విషయాలే కాకుండా విజువల్స్ రూపంలో చూపించడంలో లీడ్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. లీడ్ ద్వారా ఆడియో వీడియో ద్వారా విద్యార్థులకు బోధన సులభతరం అవుతుందని విద్యార్థులకు సోషల్ లో గ్రహాలు సైన్స్ లో శరీర ఆకృతి తదితర అంశాలు వివరించడంలో లీడ్ తేలికగా ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. లీడ్ ద్వారా దేశ విదేశాలలో భాష మాట్లాడే విధానాలు లీడ్ ద్వారా సుల భతరం అవుతుందని ఐఐటి నీట్ ఫౌండేషన్ కు ఎంతో మేలు చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థలు విద్యార్థులకు అందించినందుకు చాలా సంతోషంగా ఉందని రవి వివరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశిధరచారి ప్రిన్సిపాల్ స్వప్న చారి వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపించాలి

### మార్కెట్ చైరెపర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్15,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ చైరెపర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డీ,పీఏసీఎస్ ఛైర్మెన్ దూదిపాల నరేందర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ సన్నాలకు 500 లు బోనస్ ఇస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.తాలు లేకుండా 17 శాతం లోపు ధాన్యం తేమ కలిగి ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సీఈవో మగ్దుమ్ అలీ, మండల వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ చల్లా సత్తి రెడ్డి,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకట్ రెడ్డి, సెంటర్ ఇంచార్జ్ జితేందర్, సిబ్బంది మతీన్



అలీ,రాజు, రాంప్రసాద్,కార్తీక్, రైతులు పాల్గొన్నారు.



## సెల్ ఫోన్లు అప్పగింత

### ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

తాడ్వాయి ఏప్రిల్15మేజర్ సూర్య న్యూస్: పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో తాడ్వాయి పోలీస్ లు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన శ్రీపతి సురేందర్, కామారం గ్రామానికి చెందిన పాయం సాంబయ్య,గోవిందరావుపేట మండలంలోని ఎండి అజీమ్ పాషా,ఇటీవల మేడారంలో వేరు వేరు చోట్ల తమ ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి ఎవరికి వారు తమ ఫోన్లు పోయాయని ఫిర్యాదు చేశారు.వేరువేరుగా కేసు నమోదు చేసిన పోలీసులు సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ఉపయోగించి పోయిన 48000వేల ఫోన్లను వెతికి పట్టుకున్నారు. ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి బాధితులకు మంగళవారం పోలీస్ స్టేషన్ పిలిపించి ఫోన్లను స్వయంగా అందజేశారు.కార్యక్రమంలో కానిస్టేబుల్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆదివాసి ఎరుకలను గుర్తించాలి



ముళుగురూరల్, ఏప్రిల్ 15 ( మేజర్ న్యూస్ సూర్య) : ప్రభుత్వం ఆదివాసి ఎరుకల కులస్తులను గుర్తించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకి రాజు అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా లోకిని రాజు హాజరై మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంఘానికి ములుగు జిల్లా అధ్యక్షుడిగా కేతిరి బిక్షపతి, ఉపాధ్యక్షులుగా పల్లకొండ భాస్కర్, మేడ బంగారయ్య, సల్ల బాబు, ప్రధాన కార్యదర్శిగా పల్లకొండ ఎల్లస్వామి, కోశాధికారిగా పాలకుర్తి సురేష్, సహాయ కార్యదర్శులుగా జంగాలపల్లి రాజు ,దేవర్ల పరమేష్, కేతిరి అశోక్, దేవర్ల రాజు

**ఏకగ్రీవంగా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా అధ్యక్షునిగా కేతిరి బిక్షపతి**

**తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు**

,దేవర్ల సతీష్, పాలకుర్తి రాజు లను ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగిదన్నారు. జిల్లా అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఆదివాసి ఎరుకల కులస్తులను ఏకం చేసి వారిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిస్థితులను వివరిస్తామని, ఇల్లు లేకుండా బ్రతుకుతున్న ఎరకల కులస్తులకు రాజీవ్ యువ వికాసం అప్లై చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి వచ్చేలా చూస్తామన్నారు. అనంతరం జిల్లా మహిళా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లామహిళ అధ్యక్షురాలు పాలకుర్తి ప్రమీల ,జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల సరోజన ,ఉపాధ్యక్షులు కూరాకుల సారమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పద్మ ,జిల్లా కోశాధికారి సుల్తాన్ లావణ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,వరంగల్ జిల్లా అధ్యక్షులు కేతిరి రాజశేఖర్ ,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం ,జిల్లా నాయకులు దుగ్యాల రాము, పులి చేరి సురేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు లోకిని సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్ ,జిల్లా యూత్ కన్వీనర్ బిజిలి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి వ్యక్తి మృతి



కొత్తపల్లిగోరి(రేగొండ), ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ (సూర్య) : పురుగు మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన బుల్లవేణి రాజయ్య (53) పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. రాజయ్య భార్య విమల ఐదేళ్ల క్రితం మృతి చెందగా అప్పటినుంచి మానసికంగా ఇబ్బంది పడుతూ మద్యానికి బానిసయ్యాడు. భార్య లేని జీవితం ఎందుకని జీవితం మీద విరక్తి చెంది ఆదివారం మధ్యాహ్నం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

## పిల్లలు బరువు పెరిగేలా తల్లులకు అవగాహన కల్పించాలి

### సూపర్వైజర్ సుజాత



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్15,మేజర్ న్యూస్(సూర్య): పోషణ పక్షంలో బాగంగా స్టేషన్ ఘనపూర్ మండలం చంద్రు తండాలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ రమణ ఆద్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపర్ వైజర్ సుజాత పాల్గొని మాట్లాడారు.అతి తీవ్ర లోప పోషణ కలిగిన పిల్లలను పునరావాస కేంద్రాలకు ముందస్తు రెఫర్ చేయడం ప్రాముఖ్యతపై వివరించారు.అదేవిధంగా టీచర్లు హోమ్ వెజిట్స్ చేసి పిల్లలు బరువు పెరిగేలా తల్లులకు అవగహన కల్పించాలన్నారు. ఏ ప్రదేశంలో ఎటువంటి సేవలు ఉన్నాయి అనే విషయాన్ని తెలుసుకోడానికి నూతనంగా ఆప్ ను రూపొందించడం జరిగిందని ప్రతి ఒక్కరు ఈ ఆప్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.

# ఉద్యమకారుల ప్లీనరీ సభలో దిగ్విజయం చేయాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ రెడ్డి

రాయపర్తి ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్ సూర్య); ఈ నెల 21న సికింద్రాబాద్ సీతాపల్మండి లో జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల ఫ్లోర్ ప్లీనరీ సభలో ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మందాటి సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని అంగడి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఎనగందుల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి ప్లీనరీ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షలు హక్కులు ఈ ప్లీనరీ ద్వారా ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులను గుర్తించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య సలహాదారు ఎండి నయీమ్,మండల ఉపాధ్యక్షులు అపావత్ పంతులు నాయక్, రావు రాజిరెడ్డి,మంద యాకూబ్ రెడ్డి, మాలోతు దేవేందర్,మునావత్ సేవిలాల్, నంచర్ల దామోదర్,మండల సహాయ కార్యదర్శి తేజావత్ సంతోష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

## భారత రాజ్యాంగ పరిరక్షణలో దేశ పౌరులందరూ భాగస్వామ్యం కావాలి




రాయపర్తి, ఏప్రిల్ 15(మేజర్ న్యూస్ సూర్య): పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తుందని,రాజ్యాంగ పరిరక్షణలో దేశ ప్రజలందరూ భాగస్వాములు కావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.

మంగళవారం మండలంలోని గన్నారం ,తేట్టే కుంట తండా,తిరుమలాయ పల్లి గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర ను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిఛారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత 70 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రతీ గడపకు వెళ్లి జైభీమ్ జైబాపు జైసంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసు కెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్,బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి,ఎస్టి సేల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్,మాచర్ల ప్రభాకర్,కుంట రమేష్,కందికట్ల రాజయ్య, జినుగు రత్నాకర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,ఎండీ మహామ్ముద్,ఉల్లంగుల నర్సయ్య,గబ్బట బాబు,ఎండి కాజమియా,వనజ రాణి,కోటేశ్వర్, ఎండి నయీమ్,రామ నాయక్,జలగం యాకయ్య,గిరిగాని రాజు,డీజే శ్రీను, వేణు,ప్రవీణ్,తిరుమలయపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి,గన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టే ఎల్లేష్, మల్యాల నరసింహమూర్తి,ఎస్కే రఫీ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 15 మేజర్ న్యూస్:భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అన్ని మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూ భారతి నూతన రెవెన్యూ చట్టం, ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17 నుండి 30వరకు ప్రతి మండలంలో భూ మాత నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని ఆయన స్పష్టం చేశారు. నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కొసం వచ్చే ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. హెల్ప్ డెస్క్ కు వచ్చే ప్రజల వివరాలు రిజిష్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ములుగు, ఖమ్మం నారాయణపేట, కామారెడ్డిలలో ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసిందని తెలిపారు మే నెలలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాల్సి ఉంటుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు₹ లబ్ధిదారుల ఎంపికలో నిరుపేద కుటుం బాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాభితా అందజేయాలని, 22 నుంచి 30 తేదీ వరకు ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టు గా వెంకటాపూర్ మండలాన్ని

# ఎంపిక చేయడం పట్ల రైతుల హర్షం

### భూభారతితో రైతులకు న్యాయం

### గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోతు రవి చందర్

### ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం




వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి తో రైతులకు న్యాయం జరుగుతుందని గ్రంధాలయ సంస్థ ములుగు జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. భూ భారతి ప్రారంభోత్సవంలో భాగంగా వెంకటాపూర్ మండలాన్నీ పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ కి పాలాభిషేకం కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రంధాలయ సంస్థ ములుగు జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. ధరణి చట్టం కారణంగా పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని. వందల ఎకరాల భూ కబ్జాలు,అక్రమదందాలు చేసి అమాయకపు ప్రజలను ఇబ్బంది పెట్టినచరిత్ర బిఆర్ ఎస్ మూట కట్టుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని రూపొందించిందని ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, టి పి సి సి సభ్యులు మల్లాడి రామిరెడ్డి,మండల అధ్యక్షులు చెన్నొజు .సూర్యనారాయణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్- బండిశ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు వేములచంద్రాకర్ రెడ్డి, మిల్కూరి .ఐలయ్య,బ్లాక్ కాంగ్రెస్ఉపాధ్యక్షులు దొంతరవేని .కుమార్, నియోజకవర్గ యూత్అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, ఎన్ ఎస్ యుఐజిల్లాఅధ్యక్షులు మామిడిశెట్టి కోటి,యూత్ మండలఅధ్యక్షులు-కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు-కాసిడి.శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు -మూడు.వీరేష్ మరియు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రతినిధులు, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 15(మేజర్ న్యూస్ సూర్య):ముల్కనూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో 1998-99 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరు వేసుకుంటూ సందడి చేశారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ఇందులో ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణమూర్తి, నాగేశ్వర్ అప్పటి విద్యార్థులు మాడుగుల నవీన్ కుమార్, బోయిని శ్రీనివాస్, మాడుగుల ప్రసాద్, రాంబాబు, రజనీకాంత్, ప్రేమ్ సాగర్, రాధిక, స్వర్ణ,సంధ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



భీమదేవరపల్లి, ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పీ హెచ్ సి పరిధిలోని చంటయ్యపల్లి గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న అందె స్వరూప ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ముల్కనూర్, వేలేరు, కడిపికొండ, సోమిడి, కొత్తకొండ పీహెచ్సీలలో పనిచేస్తున్న తోటి ఆశా కార్యకర్తలు కలిసి రూ.21,500 మంగళవారం స్వరూప కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తోటి ఆశ వర్కర్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఆశా కార్యకర్తలను మెడికల్ ఆఫీసర్ డా.ప్రదీప్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా వసంత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని మంగళవారం అందజేశారు. ఇందులో ఆశా కార్యకర్తలు గొర్రె పుతిలి, బొడ్డు శోభ, బొంకూరి రజిని, మాడుగుల జ్యోతి, శ్రీవాణి, శోభ, శాంతి, వసంత, భాగ్య తదితరులు ఉన్నారు.

## ఓపెన్ ఇంటర్, ఎస్ఎస్సీ హాల్ టికెట్లు తీసుకెళ్లండి..

## ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ చీకటి వెంకట్రాం నర్సయ్య...



కేసముద్రం,ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ (సూర్య):ఈనెల 20వ తారీకు నుండి ఓపెన్ ఇంటర్, ఎస్ఎస్సీ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయని, పరీక్షలు రాసే అభ్యర్థుల హాల్ టికెట్లు స్టడీ సెంటర్ కు చేరుకున్నాయని, అభ్యర్థులు సకాలంలో హాల్ టికెట్లు తీసుకొని పరీక్షలకు హాజరు కాగలరని జెడ్పిహెచ్ఎస్ కేసముద్రం (విలేజ్) సెంటర్ కోఆర్డినేటర్ చీకటి వెంకట్రాం నర్సయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలియజేశారు.

# ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



### డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

కేసముద్రం,ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలుపరుస్తున్నదని డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కటి ఒక్కటిగా అమలుపరుస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతుందని అన్నారు. సోమవారం ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నివాళి ఇచ్చే సందర్భంలో మూడు దశాబ్దాల పాటు ఎస్సీ కుల వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న వర్గాలకు ఆనాడు ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ సర్కారు 15 శాతం రిజర్వేషన్లను మూడు భాగాలుగా విభజించి అమలు చేయడానికి జీవోను సైతం జారీ చేసినట్లు తెలిపారు. గతంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2008లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఉషా మేహరా కమిషన్ వేసి ప్రయత్నం చేయడం జరిగిందని, న్యాయ చిక్కుల వలన చేయలేదని, కాని ఈనాడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం ఉత్తంకుమార్ రెడ్డి చైర్మన్, దామోదర రాజ నరసింహ వైస్ చైర్మన్ సభ్యులుగా పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు, మల్లు రవి లను ఉప సంఘం ఏర్పాటు చేసి వారి స్థితిగతులపై అధ్యయనం చేసి వారి సిఫారసు మేరకు ఏకసభ్య కమిషన్ విశ్రాంత జస్టిస్ షమీం అక్తర్ ను నియమించి వారి సలహా సూచనలను తీసుకొని మంత్రి వర్గం ఆమోదించి, తర్వాత అసెంబ్లీలో కూడా ఆమోదించి చట్టాన్ని చేయడం జరిగిందని తెలిపారు.ఈ చట్టం ఏప్రిల్ 14వ తేదీ నుండే అమలులోకి వస్తూ ఎస్సీలను మూడు వర్గాలుగా విభజించి ఉద్యోగ, రాజకీయ అన్ని రంగాలలో కూడా అమలు చేసే విధంగా జీవో జారీ చేయడం జరిగిందని, అదేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి పోర్టల్ ను ప్రారంభించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ధరణి పోర్టల్ వలన ఎన్నో ఇబ్బందులకు గురైన రైతుల ఆవేదనను చూసి ఆనాడు మేము అధికారంలోకొస్తే ధరణి పోర్టల్ బంగాళాఖాతంలో వేసి భూమాత పోర్టల్ ను తెస్తానని మాట ఇచ్చిన ప్రకారం భూమాత పోర్టల్ ను తెచ్చి రైతులందరికీ, ప్రజలకు సులువుగా భూమి యొక్క సమస్యలను పరిష్కార దిశగా నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టి ప్రజల నుండి వస్తున్నటు వంటి వినతులను స్వీకరించి ఆ సమస్యలను పరిష్కార దిశగా కొత్త మాడ్యూలను ఏర్పాటు చేస్తూ పూర్తిస్థాయిలో రాష్ట్రంలో జూన్ 2 నుండి అమలు చేసే దిశగా ప్రభుత్వం కృతనిశ్చయం తో ఉండడం అభినందనీయం అని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండే పార్టీ అని, వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదని అంబటి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో దొడ్డు బియ్యాన్ని పేద ప్రజలకు ఇస్తా ఉంటే వాటిని పేద ప్రజలు తినకుండా విక్రయిస్తా ఉంటే వ్యాపారం చేసిన వారు లక్షల రూపాయలు దండుకున్నారు తప్ప పేదవాని ఆకలి తీరనటువంటి పరిస్థితిని చూసి కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవానికి సన్న బియ్యం అందే విధంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాన్ని తీసుకువచ్చి పేదవాడు సన్న బియ్యంతో బుక్కెడు అన్నము కడుపునిండా తిని నిత్యం పండగ వాతావరణం ప్రతి పేదల ఇండ్లలో ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రజలందరూ దన్నుగా ఉండి ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆదరించాలని డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంబటి లక్ష్మి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి, అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, జన్ను కట్టయ్య, లింగాల నేతాజీ, లాకావత్ బాలు నాయక్, ఇనుముల కర్ణాకర్, వెంకట్రాం నరసయ్య, సామ శ్రీనివాస్, కొడారి. నాగేంద్రబాబు,బోగం రమ, కొనకటి మధు, సింగిరెడ్డి కృష్ణ, కొనకటి వెంకటరెడ్డి, కుసుమ సాంబమూర్తి, వంతడుపుల సమ్మయ్య పాల్గొన్నారు.

## నిరుద్యోగులను తీర్చిదిద్దుతూ ప్రయోజకులను చేస్తున్న మీరు చల్లగా ఉండాలి



### గ్రామీణ వైద్యంలో యువతకు శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్న ఏల యాదగిరి

### అనాథ వృద్ధ శరణాలయంలో గ్రామీణ వైద్యులు ఏల యాదగిరి జన్మదినోత్సవ వేడుకలు

### అనాథ వృద్ధులకు నిత్యవసర సరుకులు పండ్లు పంపిణీ

దేవరుప్పుల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గ్రామీణ వైద్యులు ఏల యాదగిరి 77వ జన్మదినోత్సవ వేడుకలను పరిష్కరించుకొని దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం ప్రేమ సదన్ అనాథ వృద్ధశరణాలయంలో అనాథ వృద్ధులకు నిత్యవసర సరుకులు పండ్లు పంపిణీ చేసి అనాథ వృద్ధుల మధ్య జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఎంతో మంది నిరుద్యోగులకు గ్రామీణ వైద్యంలో శిక్షణ ఇస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలిచే విధంగా ప్రోత్సహిస్తూ దేవరుప్పుల పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నటునంటి డాక్టర్ ఏల యాదగిరి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వృద్ధాశ్రమ నిర్వాహకులు, మండలానికి చెందిన పలువురు ప్రముఖులు, పలు పార్టీలకు చెందిన నేతలు, గ్రామీణ వైద్యం నేర్చుకున్న వారి శిష్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కోరుకుంటున్నామని అన్నారు. వారి కుమారుడు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ వారి జన్మదినోత్సవం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బీపీ షుగర్ తదితర సంబంధిత వ్యాధులకు మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్న విషయం విధితమే. ఈ కార్యక్రమంలో వారి కుమారుడు ఏల సుందర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనుల వద్ద సమస్యల పరిశీలన..



కేసముద్రం,ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం మండలం, గాంధీనగర్ జిపి పరిధిలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేసే ప్రదేశాలోని సమస్యలను అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు, టెంటు, మంచినీళ్ల సౌకర్యాలు లేవని, పనులు చేసినెలలు గడుస్తున్న, వేతనాలు చెల్లించడం లేదని ఉపాధి కూలీలు వారి సమస్యలు చెప్పారని గొడిషాల వెంకన్న తెలిపారు.ఉపాధి పని ప్రదేశంలో వేసవి తాపానికీ తట్టుకోవడానికి నీడ కొరకు టెంటులు, ప్రమాదలు జరిగి గాయపడితే ప్రథమ చికిత్స కొరకు మెడికల్ కీట్లు అందుబాటులో ఉంచాలని,డిహైడ్రేషన్, కు గురి కాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు సైతం అందుబాటులో ఉంచాలని, రోజువారి వేతనం రూ.600 చెల్లించాలని,ఉపాధి హామీ అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరపున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని గొడిషాల వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో అజ్మీర రెడ్యానాయక్, చందా సారయ్య, చందా వెంకన్న, పూజారి శ్రీనివాస్, అనుమాండ్ల రామిరెడ్డి, బాదావత్ రమేష్, బానోత్. లాల్ సింగ్, బానోత్ యువరాజ్, ఎర్రం శెట్టి చిన్న రాజయ్య, బాదావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని విస్మరించిన అధికారులు




ఆత్మకూరు, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని పెంచికల పేట గ్రామంలో గ్రామ పంచాయతీ అధికారులు వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామ పంచాయతీ ఆవరణ లో చలివెంద్రాన్ని ప్రారంభించారు. కోద్ది రోజులకే చలివెద్రంలోని రంజన్లు మాయం అవ్వడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వేసవిలో ప్రజల దాహం తీర్చడానికి ఏర్పాటుచేసిన చలివేంద్రంలోని రంజన్లు మాయమవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. రోజురోజుకు ఎండల తీవ్రత తీవ్రమవుతున్నాయి .. ఈ తరుణంలో చల్లటి త్రాగునీరు చలివేంద్రంలో లభిస్తుందని ప్రజలు ఆశగా వస్తున్నారు. కానీ చలివేంద్రంలో తాగునీరు అందుబాటులో లేక వారి ఆశ నిరాశగా మిగిలి అధికారులపై అగ్రహం వ్యక్తం చేస్తూ వెను తిరిగిపోతున్నారు. ప్రచారానికే చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారా.. చలివేంద్రం నిర్వహణ అధికారులకు పట్టదా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చలివేంద్రంలో నిరంతరం తాగునీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చౌటుపర్తి లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





నడి కూడ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం నడి కూడ మండలం చౌటుపర్తి గ్రామంలో శ్రీ ఆంజనేయ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరిధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి నడికుడ వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్. ఏపీఎం రమాదేవి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఎక్కడలేని విధంగా అన్నదాతలు పండించిన ప్రతి వరి ధాన్యం గింజ మద్దతు ధరతో కొనుగోలు చేస్తూ క్వింటాలకు 500 రూపాయలు బోనస్ అందజేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతన్నలకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులుపెద్దబోయిన రవీందర్ యాదవ్, ఈర్ల చిన్ని, బొల్లె బిక్షపతి, సీసీ కుమారస్వామి మహిళా సమైక్య సంఘాల సభ్యులు అన్నదాతలు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గ్రామ మాజీ సర్పంచ్లు మరియు రైతులు హమాలీలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం





**అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దు..**

**వెంకటేశ్వర్ల పల్లిలో ఐకెపి మరియు సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి..**

నడి కూడ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన చైతన్య గ్రామైక్య సంఘం మరియు కమలాపురం సింగల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. ఏపీఎం రమాదేవి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్. హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులను రాజులను చేయాలని లక్ష్యంతో రైతన్న పండించిన ప్రతి వరి ధాన్యం గింజ కొనుగోలు చేస్తూ వారికి క్వింటాల్ 500 రూపాయలు బోనస్ అందజేస్తున్నదని అన్నదాతలు పండించిన ప్రతి వరి ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దళారులను నమ్మి రైతన్న మోసపోవద్దు అని తెలియజేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలు తేమ 17 శాతానికి మించకుండా చూసుకొని తీసుకురావాలని ప్రభుత్వం అందించే 2320 రూపాయల మద్దతు ధర పొందాలని కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే అన్నదాతలు పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ సెల్ నెంబర్ తీసుకొని రావాలి అని. తెలిపారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవీందర్ యాదవ్, ఈర్ల చిన్ని, అంజిరెడ్డి. బొల్లె బిక్షపతి, పిఎసిఎస్ సెంటర్ ఇంచార్జ్ పెండ్యాల మహేందర్ రెడ్డి, సీఈవో చోటా మియా, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు యూత్ నాయకులు రైతులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుల నర్సమ్మ పార్థివదేహానికి నివాళులు కుటుంబానికి పరామర్శ



## - బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్

దేవరపుల ఏప్రిల్ 15 మేజర్ న్యూ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యకర్తలు ఉప్పుల సోమయ్య ఉప్పుల అంజయ్య తల్లి ఉప్పుల నర్సమ్మ (70) మరణించగా మంగళవారం వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య మాజీ సర్పంచ్ చింత యాదగిరి మండల సీనియర్ నాయకులు బాషిపాక అబ్బయ్య గ్రామ పార్టీ కార్యదర్శి జోగు ఐలుమల్లు నాయకులు ఉప్పుల యాదగిరి ఉప్పుల ఐలయ్య జోగు నరసింహ బలుగుల యాదగిరి ఉప్పుల ఎల్లయ్య యువజన నాయకులు జోగు సుదర్శన్ జోగు సుధాకర్ ఉప్పుల సామ్రాట్ జోగు కిరణ్ చింత సురేష్ జోగు వినయ్ ఉప్పుల రోహిత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకుందాం..

## రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో కట్కూరి.






పరకాల రూరల్ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు  పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ మండల మాజీ ఎంపీపీ స్వర్ణలత కొత్తపెల్లి రవి ల ఆధ్వర్యంలో జై భీమ్ జై బాబు జై సంవిధాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి  పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి హాజరై రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్నారు అనంతరం గ్రామస్తులతో రాజ్యాంగ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం కట్కూరి మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని మనం కాపాడుకుందాం కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని తరిమికొడదాం రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరం చెయ్యి చెయ్యి కలిపి పోరాటానికి సిద్ధం అవుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ ఇనగల రమేష్ మలకపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ  పల్ల బోయిన శ్రీను మచ్చ మహేందర్ బిక్షపతి మార్క కిరణ్ పుట్టరాజు అల్లం శ్రీరామ్ సూర్యం బొచ్చు అనంత్ మరియు కాంగ్రెస్ గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సమ్మ భౌతికదేహానికి నివాళులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### - పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఉప్పుల నర్సమ్మ (70) మరణించగా మంగళవారం వారి భౌతికదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన దేవరుప్పుల పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత ఎల్లయ్య రెడ్డిరాజుల కిష్టయ్య తోటకూరి రమేష్ గోడిశాల శ్రీనివాస్ కారుపోతుల యాకస్వామి గువ్వల ఎల్లయ్య పత్తేపురపు శేఖర్ తోటకూరి మహేష్ కారుపోతుల సురేష్ బాషీపాక ప్రవీణ్ విజయ్ చింత ప్రవీణ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలంటే ప్రతి పోలీస్ అధికారి తన విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాలి






### -కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష

### -జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, మేజర్ న్యూస్ (సూర్య):పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలంటే ప్రతి  అధికారి తన విధులను నిబద్ధతతో, సమర్థవంతంగానిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. సాయంత్రం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు కోర్టు డ్యూటీ నిర్వహిస్తున్న అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ  మాట్లాడుతూ,న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం అంగీకరించదగినది కాదని, ప్రతి కేసు విచారణలో చార్జ్‌షీట్లను నిర్దేశిత కాల వ్యవధిలో న్యాయస్థానాలకు సమర్పించాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు.అలాగే కోర్టు విచారణకు సంబంధించి సాక్షుల హాజరును నిర్ధారించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందిగా స్పష్టం చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లతో సమన్వయాన్ని మెరుగుపరచి కేసుల పరిష్కార వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అనుమానితులను కోర్టుకు హాజరు పరచే సమయంలో వారిని సురక్షితంగా, సమయానికి న్యాయస్థానాలకు తరలించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కోర్టు డ్యూటీలలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠినంగా వ్యవహరించబడుతుందని హెచ్చరించారు. న్యాయస్థానాల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలంటే ప్రతి అధికారి తన విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.తుదకు, కోర్టు డ్యూటీల నిర్వహణలో పటిష్టత తీసుకురావాలని, న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డీసీఆర్ బి డిఎస్పీ గంద్రతి మోహన్,సీఐ సత్యనారాయణ, రూరల్ సీఐ సరవయ్య పాల్గొన్నారు.

# హసన్పర్తి చెరువు కట్ట శుభ్రత కార్యక్రమం - బీజేపీ నాయకుల శ్రమదానం





హసన్పర్తి, ఏప్రిల్15, మేజర్ న్యూస్ (సూర్య).హసన్‌పర్తి కేంద్ర పరిధిలో మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులు స్వచ్ భారత్ అభియాన్ లో భాగంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. హసన్పర్తి మండల బీజేపీ అధ్యక్షుల మారం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చెరువు కట్ట శుభ్రత కార్యక్రమం, ప్రజలందరిలో స్వచ్ఛతపై అవగాహన కలిగించేలా ఉండాలని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి  రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా చెరువుగట్ట శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు. ప్రజాప్రతినిధి స్థాయిలో ఉండీ, భౌతికంగా యాత్రికుడిగా నిబద్ధత ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలిచింది.వారు మాట్లాడుతూ.. "పర్యావరణ పరిరక్షణ అనేది మానవుని ప్రాథమిక బాధ్యత అని అన్నారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెరువులు మన సంస్కృతి భాగాలన్నారు. వాటిని రక్షించడం మన బాధ్యత," అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మార్పెల్లి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, రైల్వే బోర్డు సభ్యులు మేకల హరిశంకర్, దాసరి రాజు, తాళ్ల శ్యామ్, సీనియర్ నాయకులు చేకిలం రాజేశ్వరరావు, దాది మధుసూదన్, గంట సత్యం, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, మారం కుమారస్వామి, కోసనం సతీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలోపోషణ పక్వాడ కార్యక్రమం





తరిగొప్పుల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య) గర్భిణీలు బాలింతలు మంచి పౌష్టికాహారం తినాలని అంగన్వాడి సూపర్వైజర్ రంగమ్మ అన్నారు మండల కేంద్రంలోని కమ్మరిపేటలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారి హాజరై మాట్లాడుతూ 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పోషక విలువలు గురించి మరియు అతి తక్కువ పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సమతుల్యమైన ఆహారాన్ని అందించి వారి ఎదుగుదలకు పోషకాలు అందిస్తున్నామని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని గర్భిణీలకు బాలింతలకు చిన్న పిల్లల తల్లిదండ్రులకు సూచించారు గర్భిణీలు ఉన్న సమయంలో మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని మహిళలకు వారు అవగాహన కల్పించారు పరిశుభ్రత పట్ల ప్రతిజ్ఞ చేయించారు  ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ రెడ్డి ఏఎన్ఎం వసంత గ్రామపంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి ప్రేమలత శారద వనిత పిల్లల తల్లిదండ్రులు  తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం

పాలకుర్తి ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం పాలకుర్తి సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు జరగనున్నదని మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరుకానున్నారని అన్నారు. మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు, వివిధ హొదాల్లో ఉండే నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

## మాతృవియోగం
## నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



దేవరుప్పుల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉప్పుల సోమయ్య తల్లి ఉప్పుల నర్సమ్మ(70) మరణించగా మంగళవారం పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు గ్రామ పార్టీ కార్యదర్శి జోగు ఐలుమల్లు నాయకులు కారుపోతుల భిక్షపతి జోగు సోమ నరసయ్య భాషిపాక అబ్బయ్య చింత యాదగిరి బొందుగుల సోమయ్య బబ్బురి యాదగిరి రెడ్డిరాజుల అబ్బసాయిలు చిలుపురం సోమయ్య నర్ర సోమశేఖర్ గొడిశాల మల్లేష్ జోగు రామచంద్రు కారుపోతుల సారంగపాణి శ్రీను బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా చింత అన్విక శ్రీ జన్మదిన వేడుకలు
## చిన్నారిని ఆశీర్వదించిన పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చింత ఉమేష్ – అనూష దంపతుల కూతురు అన్విక శ్రీ రెండవ జన్మదిన వేడుకను మంగళవారం వారి ఇంటి ఆవరణలో నిర్వహించగా ఆ జన్మదిన వేడుకలో పాల్గొని చిరంజీవి అన్విక శ్రీని ఆశీర్వదించిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ షబ్బీర్, ఉప్పుల అనిల్ కుమార్, తోటకూరి రమేశ్,ఫత్తేపురపు శేఖర్,చింత ఉపేందర్,జిలుకర కిషన్,వినయ్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ఏడాదిన్నరలోనే తీవ్ర వ్యతిరేకత





## తెలంగాణ రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకువస్తాం
## బి ఆర్ ఎస్ రజతోత్సవ సభపై ప్రజల్లో ఆసక్తి
## ఎల్కతుర్తి సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించిన బోయిన్ పల్లి

ఎల్కతుర్తి (భీమదేవరపల్లి) ఏప్రిల్ 15(మేజర్ న్యూస్ సూర్య):ఏడాదిన్నరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయిన్ పల్లి వినోద్ కుమార్ విమర్శించారు. ఈనెల 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించనున్న బి ఆర్ ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బి ఆర్ ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలో 1200 ఎకరాల్లో భారీ బహిరంగ సభ నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. సభా వేదిక పై సుమారు 400 మంది నాయకులు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సభ నిర్వహణకు 1200 ఎకరాలు ఇచ్చిన రైతులకు పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సభకు చేరుకునేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఛీ కొడుతున్నారని, అది ఆ పార్టీ కూడా ఊహించలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ఈ సభా వేదికపై కేసీఆర్ దిశ నిర్దేశం చేస్తారన్నారు. ప్రజల్లో సభపై గొప్ప స్పందన ఉందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు భారీ బహిరంగ సభకు చేరుకొని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు ఒడితల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మండల కేంద్రంలో దివంగత మాజీ మంత్రి చందూలాల్ నాలుగో వ వర్ధంతి



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, చందూలాల్
## కొత్తగూడ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కొమ్మన బోయిన వేణు యాదవ్.
## అధికార ప్రతినిధి, నెహ్రూ నాయక్.

కొత్తగూడ ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో దివంగత మాజి మంత్రివర్యులు అజ్మీర చందూలాల్ నాలుగోవ,వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించిన మండల అధ్యక్షులు కొమ్మన బోయిన వేణు యాదవ్, మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, అనంతరం వారు మాట్లాడుతూ దివంగత నేత మాజీ మంత్రివర్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన శాఖ మంత్రిగా కొనసాగుతూ గిరిజనులకు ఎన్నో మేలు చేసే కార్యక్రమాలను చేసి గిరిజన గుడాలలో తండాల్లో విద్యాభ్యాసాన్ని పెంపొందిస్తూ నిరుద్యోగ యువకులకు ఉపాధికి అవకాశం కల్పించి ఎంతోమందికి బాటలు చూపిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, ఉమ్మడి కొత్తగూడ గంగారం,మండలాలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు బాటలు వేసిన గొప్ప నాయకుడుచందూలాల్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, మండల నాయకులు, మురళి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఈగ కిషోర్, బొల్లు రవి, బంగారి నరేష్, సోలం శ్రావణ్ కుమార్, బానోత్ రమేష్, పస్త్రం ఎల్లయ్య, గూగులోత్ సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ఐఎఫ్ టియు మాజీ జాతీయ కార్యదర్శి ముక్తార్ పాషా స్మారక స్తూపం ఆవిష్కరణ









**-వర్గ సమాజం వున్నంతకాలం వర్గపోరాటాలు సాగుతూనే వుంటాయి.**

**-శ్రామిక వర్గ పోరాటాలలో పాషా స్ఫూర్తి చిరస్థాయిగా నిలిచి వుంటుంది.**

**-న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు యస్ వెంకటేశ్వరరావు.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఏప్రిల్ 15.భారత దేశంలో భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ రాజ్యమేలుతున్నదని అడుగడుగునా పీడిత ప్రజలు దోపిడీకి గురవుతున్నారని,వారి విముక్తి కోసం శ్రామిక వర్గ పోరాటాలు నిర్మించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఐఎఫ్టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి యస్కే.ముఖ్తార్ పాషా స్మారకార్థం కొత్తపేట వద్ద నిర్మించిన స్తూపాన్ని యస్ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.అనంతరం బయ్యారం కోదండరామ ఫంక్షన్ హాల్లో పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ దేశంలో మతోన్మాద ఫాసిస్టు ప్రమాదం ముంచుకొస్తున్నదని,శ్రామికవర్గంపై దాడులు, అణచివేత పెరుగుతున్నాయని అన్నారు. సామ్రాజ్య వాద,ఫ్యూడల్,పెట్టుబడిదారీ శక్తులను ఎదుర్కోవటానికి విప్లవశక్తుల ఐక్యత తక్షణావసరమన్నారు. విప్లవకారుల ఐక్యతా చర్చలకు వెళ్ళిన క్రమంలోనే పాషా కరోనా బారిన పడి అమరుడయ్యాడని యస్వీ అన్నారు. పాషా అమరత్వం స్ఫూర్తితో రెండు న్యూడెమోక్రసీ సంస్థలు ఒకే పార్టీగా విలీనమయ్యాయని అన్నారు.విప్లవకారుల నాయకత్వాన వీరోచిత పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూములను ప్రజలు సాధించుకొన్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాలలో పెంకు కార్మికుల సంఘాన్ని స్థాపించి వారికి అనేక హక్కులు సౌకర్యాలు సాధించి పెట్టాడని అన్నారు.దోపిడీ లేని సమసమాజాన్ని నిర్మించటమే పాషాకు అర్పించే ఘనమైన నివాళి అన్నారు.అనేక ఆటంకాలను అధిగమించి పాషా స్మారక స్తూపాన్ని నిర్మించిన ఖమ్మం వరంగల్ ఏరియా కమిటీకి ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ సభలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,కే గోవర్ధన్,పీవోడబ్ల్యూ జాతీయ నాయకురాలు వీ సంధ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ అనూరాధ, జే సీతారామయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు,ముక్తి సత్యం, తుపాకుల నాగేశ్వరరావు,రాము,సాగర్, ఐఎఫ్టీయూ నాయకులు ఏపూరి వీరభద్రం, యండీ రాసుద్దీన్, మాదంశెట్టి నాగేశ్వరరావు లు ప్రసంగించారు.. సభకు ముందు కొత్తపేట,బయ్యారంలలోవందలాది మంది ప్రజలు, కళాకారులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేశ్, శివారపు శ్రీధర్, భద్రాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొక్కు సారంగపాణి,తోడేటి నాగేశ్వరరావు,డీ ప్రసాద్,జిల్లా పార్టీ, ప్రజాసంఘాల నాయకులు గుజ్జు దేవేందర్, హెచ్ లింగ్యా, ఊడుగుల లింగయ్య,యాకన్న,జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు,గుజ్జు దేవేందర్, ఇడంపాక శ్రీశైలం, పుల్లన్న,సూర్యం,పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతమ్మ,ఊకె, పద్మ, బోనగిరి మధు,మాదారపు నాగరాజు, పీవైఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, బట్టు చైతన్య, గణేశ్,పార్టీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య, గజ్జి లింగయ్య,నేతకాని రాకేశ్,యస్కే బాబు,పూనెం బిక్షం,తోకల వెంకన్న,చింత వెంకన్న,అరుణోదయ జిల్లా కార్యదర్శి చారి హరీష్, పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకులు భారతి,చిన్నం లక్ష్మీ, యండీ కవిత,జడ ఐలమ్మ,బయ్య శారద,భద్రాద్రి జిల్లా న్యూడెమోక్రసీ సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## ఎంసిఆర్బి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 15(మేజర్ న్యూస్ సూర్య):ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం, మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పారాబాయిల్డ్ రైస్ మిల్ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి మంగళవారం ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం సొసైటీ రైస్ మిల్, కాటన్ జిన్నింగ్ మిల్ లను సందర్శించారు. సొసైటీ నిర్వహిస్తున్న కార్యకలాపాలపై సంఘ ప్రధాన కార్యాలయంలో జిఎం రాం రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. ఇందులో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ మహేందర్, జిల్లా పౌర సరఫరాల శాఖ సప్లై ఆఫీసర్ కొమురయ్య, సంఘ ఉపాధ్యక్షులు కడారి ఆదాం, మండల నోడల్ ఆఫీసర్ రవీంద్ర, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, ఏప్రిల్ 15.సింగరేణి ప్రాంతాలలో ఉండబడిన ఎమ్మెల్యేలందరూ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు.అందులో భాగంగా ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని విన్నవించారు.ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి ఈ సందర్భంగా నియోజకవర్గాల అభివృద్ధి,స్థానిక సమస్యలు,సామాజిక న్యాయం వంటి అనేక అంశాలపై చర్చించారు.ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం కోసం అధికంగా నిధులు విడుదల చేయాలని కోరుతూ తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రి కి తెలియజేశారు.

## రేషన్ లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

**-జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్**

**-అసత్య ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసుల నమోదు**

**-సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 15,మేజర్ న్యూస్ (సూర్య):రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యం లో ప్లాస్టిక్ బిల్డింగ్ ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. గోదావరిఖని పెద్దపల్లి జిల్లా లోని తిలక్ నగర్ లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని ఫేస్ బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలలో కొన్ని వీడియోలు ప్రచారం చేశారని, దీని పై స్పందించి జిల్లా పౌర సరఫరాల శాఖ స్పందించి తిలక్ నగర్ ప్రాంతంలోని ఎక్కడ ఎటువంటి ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిసినది.కావున ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాద్యాలలో ప్రచారం చేసినయెడల సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగును.సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గంజాయి స్మగ్లర్ అరెస్ట్ .

**16 గ్రాముల గంజాయి స్వాధీనం..**

**నిందితుడి పై కేసు నమోదు.**

**రిమాండ్ కు తరలింపు. సీఐ క్రాంతి కుమార్.**

నడి కూడ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: పరకాల ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం పోలీస్ పెట్రోలింగ్ లో భాగంగా నడికుడ మండలం ముస్తాలపల్లి గ్రామ శివారులో ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనబడిన వ్యక్తిని ఇద్దరి పంచుల సమక్షంలో విచారించగా అతని వద్ద గంజాయి వాసన రాగా ఇద్దరు పంచుల సమక్షంలో పరిశీలించగా అతని వద్ద 16 గ్రాముల గంజాయి 1400 రూపాయలు లభ్యం కావడం జరిగింది. నడికుడ మండలం ముస్తాలపల్లి గ్రామానికి చెందిన బోనగిరి సుమన్ వయస్సు 25 వృత్తి లారీ డ్రైవర్. భూపాలపల్లి లో లారీ డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. జల్సాలకి అలవాటు పడి డబ్బులు సరిపోకపోవడంతో సులువుగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో15 రోజుల క్రితం మహారాష్ట్రలోని చంద్రాపూర్ కు వెళ్ళి అక్కడ గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి ప్యాకెట్ ను తక్కువ ధరకు తీసుకొచ్చాను . నేను అలా తీసుకొచ్చిన గంజాయి ప్యాకెట్ లో నుండి కొంత గంజాయి ని గుర్తు తెలియని వాళ్లకి అమ్మి మిగిలిన గంజాయి నీ పరకాల వైపు వెళ్లి ఎవరికైనా ఎక్కువ ధరకు అమ్ముదామని ఈ బ్యాగ్ లో పెట్టుకుని వెళు ంటే పోలీస్ వారు మా గ్రామ బస్టాండ్ వద్దకి రాగానే నేను వారిని చూసి భయపడుతూ అనుమానాస్పదంగా ఉండేసరికి పోలీసు వారు వారు నన్ను పట్టుకున్నారని నిందితుడు తెలియజేశారు . గంజాయి కి అలవాటు పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు సిఐ క్రాంతి కుమార్

## వరంగల్, హన్మకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం




హనుమకొండ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ సూర్య,నూతనంగా ఎన్నికైన హన్మకొండ జిల్లా, వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్ల అధ్యక్షులు పులి సత్యనారాయణ, వలుస సుధీర్, ప్రధాన కార్యదర్శులు కొత్త రవి, దండాపంతుల రమాకాంత్ లకు శాలువాలు కప్పి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఫోటోతో కూడిన జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగు స్థంబాలలో భాగమైన జ్యుడీషియరీ, మీడియాలు ఒకదానికి ఒకటి సహకరించుకుంటూ సమాజానికి ఉపయోగపడేలా పనిచేస్తున్నాయని అన్నారు. నూతనంగా గెలుపొందిన బార్ నేతలను సన్మానించుకోవడం ద్వారా క్లబ్, బార్ ల గౌరవం మరింత ఇనుమడిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, వైస్ ప్రెసిడెంట్ బోడిగే శ్రీను, జాయింట్ సెక్రటరీలు సంపేట సుధాకర్,డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్,సీనియర్ జర్నలిస్ట్ మక్సూం, యుగంధర్, ఉస్మాన్ పాషా, రవి, కొండ్రు దయాకర్, శామంతుల శ్రీనివాస్,శ్రీధర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు



వరంగల్, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్,తూర్పు జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు ప్రకటించింది.రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కర్ణాకర్,కార్యదర్శి ప్రమోద్ కుమార్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ పులి శరత్ కుమార్ జాతీయ నాయకులు యాంసాని శ్రీనివాస్, జిల్లా నాయకులు కొత్తపల్లి రమేష్, రడపాక ప్రదీప్ దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చున్న జర్నలిస్టులకు పూలమాలలు వేసి మద్దతు ప్రకటించారు.అనంతరం మాట్లాడుతూ ఎంతో కాలంగా రెండు పడక గదుల ఇళ్ల కోసం ఎదురు చూసిన జర్నలిస్టులకు నిరాశే మిగిలింది.అసెంబ్లీ ఎన్నికలకు ముందే తూర్పు పరిధిలోని అర్హులందరికీ కేటాయిస్తున్నట్లు బిల్డప్ ఇచ్చి తర్వాత తుస్సుమనిపించారు.అప్పటి మంత్రి కేటీఆర్ తో ప్రారంభోత్సవం చేయించడంతోపాటు కొందరికి ఇళ్లను కేటాయించిన అధికారులు,నాయకులు ఆ తర్వాత చేతులెత్తేశారు.అయితే నాయకుల మెప్పుకోసం ఇళ్ల కేటాయింపులో జాప్యం తగదంటూ సూచించారు.జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా నిలిచారు.పాత్రికేయులతోపాటు వారు కూడా కొద్ది సేపు దీక్షలో పాల్గొన్నారు. తూర్పు జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని కోరారు.అయితే నిర్వహణ లేకపోవడంతో రెండు పడక గదుల ఇండ్లు పోకిరీలు,మందుబాబులకు అడ్డాగా మారాయి.అందులో ఉన్న ఫర్నీచర్ ధ్వంసం చేయడంతో పాటు కిటికీలు,తలుపులు ఎత్తుకుపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ తో ఎన్నో సంవత్సరాల కాలంగా పోరాటం చేస్తున్న వరంగల్ తూర్పు జర్నలిస్టులకు దేశాయిపేట డబుల్ బెడ్ గృహాలు కేటాయించాలన్న న్యాయమైన డిమాండ్ నెరవేరెందుకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సహకారం అందజేస్తుందని చెప్పారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని,ఎల్లప్పుడూ జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకోవడమే కాకుండా ఎక్కడి వరకు అయినా వెళ్లి కొట్లాడడానికి సిద్ధంగా ఉన్నామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్ అన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల నిరాహార దీక్ష రెండో రోజు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ మాట్లాడుతూ పార్టీలు మారిన,పాలకులు మారిన, మారని జర్నలిస్టుల పరిస్థితి.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన యొక్క నిధులు,కేంద్ర నిధులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి మేము కట్టించామని గొప్పగా చెప్పుకుంటున్నారు,కేంద్ర ప్రభుత్వ నిధులను ఈ రకంగా నిర్లక్ష్యం చేయడం సరికాదు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో గొప్పలు చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో జర్నలిస్టులకు కేటాయించినట్టు గొప్పగా చెప్పిన అప్పటి ఎమ్మెల్యే నరేందర్ పనితీరు విషయంలో శూన్యం. అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాల వలన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు ప్రస్తుతం మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారుఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడురి కరుణాకర్, కార్యదర్శి ప్రమోద్ కుమార్,ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ పులి శరత్ కుమార్,జిల్లా నాయకులు కొత్తపల్లి రమేష్, రడపాక ప్రదీప్ సీనియర్ పాత్రికేయులు జక్కు విజయ్ సూర్య ప్రకాశ్ ఈనాడు చిన్న బాబు సాక్షి టి నరేష్ సోటాల హరి టి వీ 9 పెరుమాళ్ళ మధు టీవీ 5 బండి రవి అజయ్ ఫోటో జర్నలిస్ట్ లు దాసరి శ్రీనివాస్ మాషుక్ ఇంద్ర రెడ్డి శ్రీహరి కమాటం వేణు జన్ను శ్యామ్ అశోక్ శంకర్ బండ్ల కరుణాకర్ తదితర నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్విక శ్రీ ద్వితీయ జన్మదిన వేడుకలు

**ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు**

దేవరుప్పుల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు చింత ఉమేష్ – అనూష దంపతుల కూతురు అన్విక శ్రీ ద్వితీయ జన్మదిన వేడుకలు వారి స్వగృహం నందు నిర్వహించగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు చిన్నారి జన్మదిన వేడుకకు హాజరై ఆశీర్వదించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు ఓడపల్లి పుల్లయ్య ఓడపల్లి రవి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న దౌపాటి రవి దౌపటి నరసయ్య ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ తోటకూరి వె%శీ%కన్న పులిపంపుల సురేష్ మారపల్లి మురళి చింత నిఖిల్



సోషల్ మీడియా కోఆర్డినేటర్ లోడంగి అశోక్ యాదవ్ మాసంపల్లి సాత్విక్ జిలకర కిషన్ కారుపోతుల విజయ్ అనిల్ చింత ఉపేందర్ చింత నరేష్ తదితరులు ఉన్నారు.